Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక ఒకఅణా.

Founder : K. NAGESWARA ROW

Vol 31 THE ANDHRA PATRIKA MADRAS, THURSDAY, 28 12 1944 No 221

స్కాబీ షరతులకు సమ్మతించండి

సమాధానం కుదరకపోతే ఏథెన్స్ శాంతిభద్రతల బాధ్యత బ్రిటన్ వహించి తీరుతుంది-చర్చిల్

ఆర్థిక యుద్ధవ్యవహారాల మంత్రివర్గం

ఆఖరు క్షణంలో చర్చిల్ నిర్ణయం

లండన్, డిసెంబరు 25: ఆర్థిక యుద్ధ విధాన వ్యవహారాలకు ప్రత్యేకంగ ఉన్న మంత్రివర్గాన్ని డిసెంబరు ఆఖరు నాటి రద్దుచేసి, ఆర్థిక వ్యవహారాలను మూడే బాధ్యతగల విభాగాలకు అప్పగిస్తారని ఇంతకు ముందు అనుకున్నారు. కాని ఇది ఇప్పుడప్పుడే జరగదని అధికార రీత్యా ప్రకటన వెలువడింది.

యుద్ధం మందగించటమే కారణం

ఆర్థిక యుద్ధవ్యవహారాల మంత్రి వర్గాన్ని రద్దు చేయడం వాయిదా పడడానికి యుద్ధం మందగించడమే కారణమని రాయిటరు రాజకీయ విలేఖరి వ్రాశారు. ఈ మంత్రివర్గంలోని ప్రముఖులకు వీడ్కోలు ఇచ్చేందుకు సర్వ సన్నాహాలూ జరిగాయట కూడా. చర్చిల్ ఉన్నట్టుండి ఆ మంత్రివర్గం ఇంకా కొన్నాళ్లు పనిచేయాలనిదే నని నిశ్చయించారు. విదేశాల్లో జర్మనీ బలాబలాల్ని సరిగా అంచనా వేస్తున్న సమాచారాలు వచ్చే వరకు స్వతంత్రమైన దేశాల సమస్యలను చాలా వరకూ సాధించగల అవకాశాలున్నాయి. వీటి ప్రస్తుత యుద్ధపరిస్థితిని బట్టి ఈ మంత్రివర్గం ప్రస్తుతానికి ఇట్లాగే ఉండాలని నిశ్చయించారు.

జర్మను విజృంభణ ఫలితం

బ్రస్సెల్స్, డిసెంబరు 26: మిత్రమండలి సైనికుల అవసరాలు అధికమవడంవల్లా, జర్మన్ విజృంభణ మూలంగా ఏర్పడిన క్లిష్టపరిస్థితివల్లా దేశదేశాలలో ఆర్థిక పునర్నిర్మాణం మళ్లీ మందగించింది. ఆహారమే ప్రధాన సమస్యగా ఉంది. బెల్జియం కు ఆహారాన్ని అధికంగా పంపేందుకు ఇటీవలే ఒకఒప్పందానికి జరిగింది. ఇప్పుడు ఏర్పడిన పరిస్థితివల్ల ఈ సరఫరాలను పరిమితం చేయవలసి వచ్చింది.

రష్యా ఫ్రాన్సు ఒడంబడిక

లండన్, డిసెంబరు 26: రష్యా ఫ్రాన్సు దేశాలమధ్య జరిగిన పరస్పర స్నేహ, సహాయాల ఒడంబడికను సోవియట్ సుప్రీమ్ అధికారవర్గం ఆమోదించినట్లు మాస్కో రేడియో ప్రకటించింది.

జపానుపార్లమెంటు 75వ వార్షిక సమావేశము

లండన్, డిసెంబరు 26: ఇవ్వాళ టోకియోలో జపాన్ పార్లమెంటు 75 వ వార్షికసమావేశం ప్రారంభమైంది. జపాన్ చక్రవర్తి హిరోహితో సమావేశానికి హాజరైనాడు యుద్ధ పరిస్థితి చాలా విషమమైనదన్న, జపానువారు చాలా శ్రమపడవలసివుందనీ చక్రవర్తి ప్రసంగించాడు. ఈ సంగతులు జర్మనువార్తాసంస్థ ద్వారా వెల్లడైనాయి.

స్వెగిన్‌యూ రోడులో మిత్ర పురోగమనం

క్యాండి, డిసెంబరు 26: నేటి ఆగ్నేయ ఆసియా యుద్ధ కార్యాలయ ప్రకటన యిలా తెలుపుతోంది:

14 వ సేన సైనికులు స్వెగిన్‌యూ రోడు వెంబడి పురోగమనం సాగించారు మయూ నదిలో శత్రు పడవలపై పదవారు ఫిరంగులు ప్రేల్చారు. ఇకరచోట్లలో గస్తీ దళాల చర్యలుమాత్రమే సాగింది. పిండ్విన్ ఐరావతి ప్రాంతాలలోని శత్రు లక్ష్యాలను నిన్న మన విమానాలు బాంబుదేశాయి.

(ఎ. ప్రె)

సమావేశం రాత్రి 9-50 కి ముగిసింది. నిర్ణయాలేమీ జరుగలేదు. సమావేశం రేపు మళ్ళీ జరుగవచ్చునని అనుకుంటున్నారు.

పిరేయస్, డిసెంబర్ 26: బ్రిటిషు గ్రీసు నాయకుల సమావేశం ప్రారంభమైనదని అధికార ప్రకటన తెలుపడింది ఈ లాస్ ప్రతినిధులు కూడా సమావేశంలో పాల్గొన్నారట గ్రీసులో అమెరికా రాయబారి లిన్‌కాన్ మాక్వీగ్ కూడా ఆహ్వానం మీద సభకు హాజరైనాడట.

ఏథెన్సు వీధుల్లో శాంతి భద్రతలకు బ్రిటన్ తప్పక పాటుపడుతుంది

సమావేశంలో చర్చిల్ ఇట్లా ప్రసంగించాడు: ఇప్పుడు మనం చాలా ముఖ్యమైన అంశాలను చర్చిస్తున్నాం. ఇవ్వాళ గ్రీసు మిత్రమండలిలో ఒకటై మిగతా దేశాల వలె విజయపథంలో చిక్కుకుంటవచ్చు. లేదు మన ప్రయత్నాలన్నీ విఫలమైతే, మనం ఎన్నో కష్టాలను ఎదుర్కొనవలసి రావచ్చు. ఏథెన్సునగరాన్ని ప్రస్తుత అరాజకంనుంచీ, అల్లకల్లోలం నుంచీ తప్పించవలసిన బాధ్యతను బ్రిటను వహిస్తుంది. ఏథెన్సు ప్రజల శాంతిభద్రతలకు బ్రిటను తప్పక పాటుపడుతుంది. వారి నిత్యజీవితం సక్రమంగా జరిగేటందుకు కావలసిన కట్టుదిట్టం చేస్తుంది.

'ఈరోజున ఈసమావేశం జరిపామంటే ఇది బ్రిటన్‌లో మమ్మల్ని ఎదుర్కొంటున్న భారం మాశక్తికి మించినదనడంవల్లనూ కాదు. ఆ భారాన్ని భరించడానికి వెనుదీసీ కాదు. ఇక్కడ జరుగుతున్న దానికి జంకీ కాదు. గ్రీసు యోగక్షేమాలలో సంబంధం ఉన్నవారందరూ తమమధ్యనున్న విభేదాలను బాపుకొని నాజీ నిరంకుశాన్ని నిర్జించటంలో ఏకీభావం పొందడానికి అవకాశం, కలిగించడానికే. ఈలాస్ వారి దృక్పథాన్నీ, వారి ఇబ్బందులనూ మేము గమనించకలేదని వారిప్రతినిధులు అనుకోవద్దని మనవి.

మేము ఇక్కడికి రూజువెల్టు, స్టాలిన్ అంగీకారంతోటే వచ్చాం. కాబట్టి మేము గ్రీకుల దరూ మిమ్మల్ని ఆహ్వానిస్తున్నారనే అనుకున్నాము. ఈలాస్ వైస్వాధికతతోడా ఆహ్వానించా డనుకున్నాం. అప్పటికీ ఇప్పటికీ పరిస్థితిలో మార్పు లేదనా. మరేమిటంటే, మేము వచ్చింది ఆరంగా మీతోరకమీదవచ్చాం సహృదయతతో నిండుచేతులతోవచ్చాం. గ్రీసుకు మళ్ళీ దాసస్థానంలో ఉంచాలని వచ్చాం.

మరి మేమిక్కడినుంచి ఎందుకువెళ్లకూడదు లేదుటారా? మేమిక్కడికి వచ్చినమీదట అకస్మాత్తుగా తీవ్రమైన చిక్కులు సంభవించాయి. వాటిని పోల్గొనడం మానివి అనే ఉద్దేశపడ్డాం. పాల్గొన్నాం. కడవరకు పాల్గొనాలనుకూడా.

మాకేమి ఆశలు లేవు

ఐతే, గ్రీసులో మేము ఏవో ఆశలు పెట్టుకున్నామని మటుకు ఎవరూ అభిప్రాయపడరాదు. అంతకు మేర భూమి మాకక్కర లేదు. అన్నిరాజ్యాలకీచ్చే వ్యాపారహక్కులు మాకూడా ఇస్తే చాలు. గ్రీసుప్రజల నిత్యజీవితంలో జోక్యం చేసుకోవలసినపని మాకేమీ లేదు. గ్రీసుకు ఎట్టి ప్రభుత్వకాలాలో, ఆ దేశమే, ఆ ప్రజలే నిర్ణయించుకోవచ్చు. మేము కోరేదల్లా ఏమంటే మీకూ మాకూ అందరికీ మంచి అంతే.

మేము ఇక్కడికంటి జేశ్రేయస్సదా? ఇదిగో ఈగొడవలన్నీ తగ్గిపోయి, ఒక సుస్థితి ఏర్పడాలి.

ఎదిరి పక్షంవారు జనరలు స్కోబీ మరతులను అంగీకరించాలి. ఎన్నికలు జరిగేవరకూ బహుళ ప్రాతినిధ్యం గల ప్రభుత్వాన్ని ఏర్పరచాలి

చర్చిల ప్రసంగం విన తర్వాత బ్రిటిషు ప్రతినిధులూ ఇతర విదేశీయులూ వై

2 వ పేజీ చూడుము

బుడాపెస్టులోకి రష్యన్ టాంకుల ప్రవేశం

యుద్ధం కడపటి దశ

మాస్కో, డిసెంబరు 20: ప్లాటక్ సరిహద్దులో సాంగ్లోబార్లాన్ అను స్థలాన్ని రష్యనులు ఆక్రమించుకున్నారని యీ రాత్రి సోవియటు ప్రకటన తెలుపుతోంది. రష్యను టాంకులు పశ్చిమ దిశనుంచి బుడాపెస్టులోకి ప్రవేశించుటచేత బుడాపెస్టు యుద్ధం కడపటి ఘట్టాలో ప్రవేశించింది. ఆ నగరం నుంచి జర్మనులు తప్పించుకొని పోవడానికి గల 6 మైళ్ల పలాయన మార్గం మరింత తగ్గుతోంది. హంగరీ ముఖ్యపట్టణంలోని శత్రుసేనలు పూర్తిగా చుట్టుముట్టబడ్డాయనే వార్త కొన్ని గంటలలో వెలువడవచ్చును. సోమవారం రాత్రికి మార్షల్ టోల్బుఖిన్ సేనలు నగరం సమీపంలో స్థలాలను చేరుకున్నాయి

బుడాపెస్టు శివారుల వీధులలో పోరాటం

బుడాపెస్టు శివారుల వీధులలో పోరాటం సాగుతోందని రష్యనులు బుడాపెస్టు ఆంతరిక రక్షణలను ఛేదించి నగరంలోనికి వచ్చిముడిశనుంచి చొచ్చుకొని పోయారని సోవియటు ప్రకటన వెలువడుతోంది. రాతి కట్టడాలలోనుంచి జర్మనులు తీవ్రంగా నిరోధిస్తున్నారు. సోవియట్లు జర్మన్ నిరోధములు జయించి బుడాపెస్టు పశ్చిమ శివారులలో 9 ప్రాంతాలను ఆక్రమించుకున్నారు.

రాయిటర్

తూర్పు బెంగాలు మీద జపాన్ విమానాల దాడి

రెండు శత్రు విమానాలు కూల్చబడినవి

న్యూఢిల్లీ, డిసెంబరు 25: గత సోమవారంరాత్రి తూర్పు బెంగాలుమీద జపాను విమానాలు దాడిసలుపదలచ్చాయనియు, మన విమానాలు రెండు శత్రువిమానాలను సముద్రంలో పడగొట్టి, మరి రెంటిని నెడగొట్టినియు అధికారప్రకటన వెలువడుతోంది. మన విమానాలకు నష్టమేమీ కలుగలేదుగాని కొంత మైనా సేవసలు మాత్రం నష్టమైనారు. (ఎ ప్రె.)

సుమత్రా తూర్పుకోస్తాపై విమానదాడి

క్యాండి, డిసెంబరు 26: ఆగ్నేయ ఆసియా యుద్ధకార్యాలయ ప్రత్యేక ప్రకటన యిలా తెలుపుతోంది:

డిశంబరు 21 వ తేదీన బ్రిటిషు నౌకావాహక విమానాలు, సుమత్రా తూర్పు కోస్తాలోని బెలావాన్‌పికి తేవుకు, ఆ దెప్రాంతాన ఒక డైలియు త్రాగాకమును బాంబుచేశాయి. (రాయిటరు)

సైపాన్ మీద జపాన్ విమానాల దాడి

పెరల్‌హార్బరు, డిసెంబరు 26: 29 జపాను విమానాలు సైపాలులోని అమెరికా విమాన స్థావరంమీద దాడి జరిపాయని అడ్మిరల్ నిమిట్జు ప్రకటన తెలుపుతోంది ఈ విమానస్థావరంను ఆదివారం అమెరికా విమానాలు జపానుమీదికి దాడులు సాగిస్తున్నాయి. మూడు జపాను విమానాలను మనవారు కూల్చివేశారు.

(రాయిటరు)

ఫ్రెంచి పలహాసంఘ రహస్య సమావేశం

జాతీయరక్షణ విషయమై చర్చ

పారిస్, డిసెంబరు 26: ఫ్రెంచి పలహాసంఘం ఈరోజు రహస్య సమావేశం జరిపి, జాతీయ రక్షణవిధానాన్ని గురించి చర్చించింది.

ఏదో ఒకరకమైన పరిమితి నిర్బంధం అతిరగతికి వెనుదిన ఫ్రెంచివారిని పైన్యంలో సమీకరించడం అవసరమని పై సమావేశంలో చర్చించినట్లు తెలుస్తున్నదని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నారు. రుండ్‌స్టెడ్ పునర్విజృంభించాడు కాబట్టి పెద్ద ఎత్తున యుద్ధంలో పాల్గొనడానికి ఫ్రెంచివారికి తిరిగి అవకాశం ఇవ్వాలని కొంతమంది సభ్యులవాదమిలిటరి సమీకరణేగాక, పారిశ్రామిక సమీకరణకూడా అవసరమని కొందరి వాదన. త్వరలో నిరుద్యోగ సమస్య విపరీతంగా తలఎత్తవచ్చునని కొందరి భయం. ఫ్రెంచి ఫ్యాక్టరీలకు నూడిపదార్థాలులేవు. వచ్చే సరఫరాలు ఏమాత్రం చాలవంటేరు.

8 లక్షల మంది జర్మన్ ఖైదీలు!

డిసెంబర్ 24 తేదీ వరకు పశ్చిమరంగంలో

వాషింగ్టన్, డిసెంబరు 26: ఉత్తర ఫ్రాన్సుపై దండయాత్రప్రారంభమైనదిమొదలు క్రిస్మస్‌పండుగ క్రితంరోజు వరకు (డిసెంబరు 24) పశ్చిమరంగంలో అధికంగా 8 లక్షలమంది జర్మన్ సైనికులు ఖైదీలుగా చిక్కారు. వీరిలో ఆఖరు సైనికుడు డిసెంబరు 24 వ తేదీన పట్టుబడినాడని అధికార ప్రకటన.

జర్మనుల దారుణ కృత్యాలు

బడితెలతో కొట్టిచంపమని నాజీసేనలకు ఉత్తర్వు

స్టాప్‌లాట్ పట్టణసమీపంలోని ఒక గ్రామంలో 28 మంది బెల్జియన్ పౌరులను హిట్లర్ సేనలు అతి దారుణంగా చిత్రవధచేసినట్లు అమెరికన్ ప్రథమ సైన్యంతోవున్న రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నారు.

ఘోరహత్యను జర్మనులే అంగీకరిస్తున్నారు పిల్లలపేరుపుల్ల జర్మన్ ఆఫీసర్లకు చికాకు కలిగిదనీ నాజీలు ఒక కారణాన్ని చెబుతున్నారు. మందుగుండు సామగ్రి భద్రపరచకుండా బడితెలతో కొట్టి పౌరులను చంపవలసిందని నాజీ ఆఫీసరు ఉత్తర్వుచేశారట. కేవలం బడితెలతో కొట్టిచంపడం నాజీలకు "అమానుష" చర్యగాకనిపించి దట. అందుచేత మరఫిరంగులతోనే కాల్చి 28 మంది స్త్రీలను, బాలబాలికలను చంపినట్లు జర్మనులు అంగీకరిస్తున్నారు ఈ గ్రామాన్ని తిరిగి మిత్రసేనలు పట్టుకున్నప్పుడు ఈ పౌరుల శవాలు వీధులలో, గుమ్మాలలో కనబడినవని. మరిఫిరంగి కాల్పులు ఉత్తర్వుచేసిన జర్మన్ ఆఫీసరు యుద్ధంలో గాయపడి అమెరికన్ ఆసుపత్రిలో మరణించుడు.

జర్మన్ నౌకలపై దాడి

లండన్, డిసెంబరు 26: హాగ్ కు వాయవ్యంగా, హెలిగోలెండుకు తక్షిణంగా జర్మన్ నౌకలపై రాయల్ విమానాలు రాకెట్ ఫిరంగులను, బాంబులను ప్రయోగించినవి. చీకటివల్ల ఫలితాలను గమనించడానికి వీల్లేకపోయింది.

పారిస్‌పై విమానదాడి

పారిస్, డిసెంబరు 26: ఏవో కొన్ని విమానాలు పారిస్‌పై మంగళవారం రాత్రి బాంబులు వేసినవి. ఎన్నో బాంబులు పడలేదు. ఒకేఒక విమానం వచ్చినట్లు మోత వినిపించింది. ఇది మిత్రవిమానమో, జర్మన్ విమానమో స్పష్టపడలేదు. దాడి ఐదునిమిషాలుమాత్రమే జరిగింది. బాంబుపడి ఒక ఆసుపత్రి దెబ్బతిన్నది విమాన విధ్వంసక ఫిరంగులు పనిచేసినవి.

అమెరికన్ సేనానులను హత్యచేయడానికి ప్రత్యేక జర్మన్ సైనికదళం

మిత్రసైనిక దుస్తులుధరించి మిత్రశ్రేణి వెనుకప్రవేశం

లండన్, డిసెంబరు 26: యుద్ధంలో జరిగిన అతి విచిత్రమైన ఒక సంఘటనను ఇప్పుడు బయటపెట్టడానికి వీలవుతున్నదని అమెరికన్ ప్రథమసైన్యంతో వున్న రాయిటర్ ప్రత్యేక విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు;

అమెరికన్ సైనికనాయకులను హత్యచేయడానికి ఉద్దేశించులాంటి జర్మన్ సైనికులు కొందరు అమెరికన్ శ్రేణుల వెనుకభాగంలో తొరబడ్డారన్నదే ఈ విశేషం. బ్రిటిష్ మిలిటరీ కార్లలోనే కార్లలోనే కొంతమంది జర్మన్ సైనికులు బ్రిటిష్ యూనిఫారములను ధరించి మిత్రశ్రేణులలోకి వచ్చారు. మరికొందరు జర్మనులను పారాషూట్లద్వారా సైతం దించారు. వీరు చిన్న సీసాలలో గంధకదృతి నితమవెంట తెచ్చారు. ఈ ద్రావకపు సీసాలను అగ్గిపెట్టెలలోదాచివుంచారు. ఎవరు తమను అడ్డుపడితే వారిపై ఆ ద్రావకం చల్లాలని వారి ఎత్తుమానం.

ఖైదీలగా చిక్కిన అమెరికన్ సైనికుల యూనిఫారములను ధరించి, కొంతమంది జర్మనులువచ్చారు. ఆఆ మోకనులను జర్మనులు కాల్చివేశారు. కేవలం విద్రోహ చర్యలు నిమిత్తమే తయారుచేసిన ఒక జర్మన్ పటాలానికి చెందినవారు. మొన్న జర్మన్ విజృంభణప్రారంభమైనతర్వాత ఈ విద్రోహులను నాజీసేనానులు పారాషూట్ ద్వారా అమెరికన్ శ్రేణి వెనుక భాగంలో దించారు. ఈ ప్రత్యేక దళాన్ని జర్మనులు దాదాపు రెండు నెలల క్రితం తయారు చేశారు. ఇంగ్లీషు భాషలాగా మాట్లాడ గలిగినవారినే జర్మనులు ఇందులో నియోగించారు. అమెరికన్ మిలిటరీకి చెందిన ఉన్నతోద్యోగులను హత్యచేయడానికి ప్రత్యేకంగా తిరగతులు పెట్టి శిక్షణనైతం ఇచ్చారు. ఈశిక్షణ బెర్లిన్ నగర సమీపంలోని ఫ్రీడెంథాల్ పట్టణంలో జరిగింది. అమెరికన్ యూనిఫారములలోవున్న జర్మనులను ప్రత్యేకించి పన్యాలోకన చ్యలకై నాజీలు ఏర్పాటు చేశారు.

ఈ ప్రత్యేక పారాషూటు సైనికులు దిగి దెబ్బ తీయటం ప్రారంభించిన పటినుంచే అమెరికన్ మిలిటరీ పోలీసులు వారిని ఖైదీలుగా పట్టుకోడం మొదలు పెట్టారు. ఇంతే చక్కగా పట్టుకోడంవల్ల దిగివచ్చిన జర్మనులకే చాలా ఆశ్చర్యం వేసింది. చాలా మంది జర్మన్ విద్రోహులు పట్టుబడ్డారు, మిగతా వారివిషయమై అమెరికన్ మిలిటరీ పోలీసులు చుట్టుకళ్లలో కనిపెట్టి పహరా వుంటున్నారు.

సత్యమునకైమరణింప సిద్ధంగా నుండవలెను

సేవాగ్రాం ఆశ్రమ వాసులకు మహాత్ముని సందేశము

వార్ధా, డిసెంబరు 26: క్రీస్తు మహోత్సవ సందర్భమున గాంధీమహాత్ముడు సేవాగ్రాం ఆశ్రమవాసులకు ఈ క్రింది సందేశ మొసగెను: అన్ని మతములను సమానముగా గౌరవించవలెనను సిద్ధాంతమును ఆశ్రమము అంగీకరించి యుండుటచేత, క్రీస్తుమత ఆశ్రమవాసులకు గూడ పుణ్యదినము నేడు మనము మన ఆత్మలను పరిశోధించు కొనెదము గాక! మన ఆత్మల నంటి పెట్టుకొని యున్న కళ్మషములు నశించి నవెలగొట్టెదము గాక! సత్యమునకై మరణింప మనమందరము సంసిద్ధముగా నుండవలసిన సమయమే తెంచినది. ప్రపంచములో యితరులు ప్రస్తుత సమయమున సత్యము పేట బంధువులను హింసించుకొనుచున్నారు. కాని క్రీస్తు సత్యమునకై శిలువమీద ప్రాణములుగోల్పోయెను. ఆయన అడుగుజాడలను మనము అనుసరించెదము గాక!"

విశ్వ విద్యాలయ విద్యార్థులకు వైమానిక శిక్షణం

న్యూఢిల్లీ, డిసెంబరు 26: ఇండియన్ ఎయిర్ లెయిన్ గోరు (వైమానిక శిక్షణ దళము) భారతదేశమునందలి అన్ని విశ్వవిద్యాలయములకు అనగా 18 విశ్వవిద్యాలయములకు విస్తరింపజేయబడుచున్నది. వీనిలో సంస్థాన విశ్వవిద్యాలయములు మూడు చేరియున్నవి. చదువుకొనుచుండగానే యువకులు వైమానిక శిక్షణము పొందుటకు ఉత్తరోత్తర భారత వైమానిక దళములో చేరుటకు దళము అవకాశమొసంగును. రెడ్‌క్రాస్ క్రీడల స్థాపింపబడిన ఈ దళము చాలమంది విద్యాధికులను యువకుల నాకర్షించినది. ఇప్పుడు ఈ దళమును అన్ని విశ్వవిద్యాలయములకు విస్తరింప జేయుటవల్ల యువకులకు విమాన యానము నందు అభిరుచి కలిగించుచున్నది. అవకాశము లొసంగు టకుసరమగు అధికారులు గ్రహించినట్లు తెలిసికొనవచ్చును. (అ. ప్రె)

పునర్విజృంభణకు యత్నం మ్యూస్‌కి 4 మైళ్లలో జర్మన్లు

రాక్‌ఫోర్ట్‌కు వాయవ్యంగా శత్రు పురోగమనం

లండన్, డిసెంబరు 26: మరొకసారి విజృంభించి మూడవదానికి మార్షల్ రుండ్‌స్టెడ్ పెట్టబడ్డున సన్నాహం జరుపుతున్నట్లు వినిపిస్తుందని అమెరికన్ ప్రథమసైన్యంతో వున్న రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు, తాడు మిత్రశ్రేణులలోకి చొచ్చుకువచ్చి ఆక్రమించిన భూభాగాన్ని విస్తరింపజేసుకోడానికి ఇరుమీద జరిగేది శత్రు సేనల తుదియత్నం కావచ్చు. యుద్ధరంగమంతటా చిన్న చిన్న యంత్రదళాల సంక్షుణలు జరిగినవి. పరిస్థితి మొత్తంమీద మిత్రసేనలకే అనుకూలంగా వున్నది. అమెరికన్ సేనలు ఉత్తర దిశన జర్మన్ విజృంభణను అరికట్టడమేగాక, దక్షిణదిశన శత్రు ఆక్రమిత ప్రాంతంలో కొంతభాగాన్ని తిరిగి వశపరచుకున్నవి కూడా.

రాక్‌ఫోర్ట్‌కు 11 మైళ్లు పశ్చిమంగా వున్న సెల్స్‌టరకు పురోగమించిన జర్మన్ సేనలు మ్యూస్ నదికి 4 మైళ్ల దూరంలో చేరినవని 'సుప్రీమ్' కార్యాలయంనుంచి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు సెల్స్‌పట్టణం డైనాంట్‌కు 4 మైళ్లు ఆగ్నేయంగా వున్నది. రాక్‌ఫోర్టుకు వాయవ్యంగా 10 మైళ్ళు పురోగమించినసే అనేపట్టణాన్ని కూడా చేరినవి. ఇది లీజ్ రస్తాపై డినాంట్‌కు వాయవ్యంగా 8 మైళ్లలో వున్నది.

మ్యూస్ నది ఒడ్డును లీజ్ మొదలు డినాంట్ వరకు ఆక్రమించుకోవాలన్నది ఫాన్‌రుండ్‌స్టెడ్ లోలిలక్ష్యాలలో ఒకటి. 4 మైళ్లలోకి జర్మనులు నది ఒడ్డున వున్న సెల్స్ పట్టణాన్ని చేరారంటే లక్ష్యాన్ని ఇంచుమించు సమీపిస్తున్నారన్నమాట. రాక్‌ఫోర్టుకు పశ్చిమంగా జర్మనులు సైనికబలాన్ని సమాయత్తపరుస్తున్నారు.

మోన్షా, సూల్మెడీలకు పశ్చిమంగా పరిస్థితి స్థిమితపడింది. రాక్‌ఫోర్టుకు పశ్చిమ వాయవ్యదిశలన జర్మనులు మ్యూస్‌నదిపైకి పురోగమించారు. బాస్టోన్‌లో జర్మన్ శక్తికి విధీ విరామం లేకుండా సాగుతున్నప్పటికీ, అమెరికన్ సేనలు ఇంకా సలుపు పోరాడుతునేవున్నవి.

మూడేమూడు రోజులలో మ్యూస్‌నది ఒడ్డును లీజ్ మొదలు డినాంట్‌వరకు ఆక్రమించుకోవాలని, జర్మనులు వేసిన ప్లానులో ఒకభాగమని 'సుప్రీమ్' కార్యాలయం నుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. హిట్లర్ వేసిన ఈ ప్లానును ఫాన్ రుండ్‌స్టెడ్ అమోఘంగా నిర్వహించడా

4 వ పేజీ చూడుము

మిత్రసర్వసేనాని జనరల్ ఐసెన్‌హోవర్

పెసిఫికులో బ్రిటిష్ నౌకాదళం

అడ్మిరలు నిమిట్జుతో బ్రిటిష్ నౌకాదళాధిపతి సంభాషణ

బ్రిస్బేన్, డిసెంబరు 26: పెసిఫిక్‌లో కొత్త బ్రిటిషు నౌకాదళానికి అధిపతియగు అడ్మిరల్ సర్ బ్రూస్ ఫ్రేజర్ గారు హనోలులూలో అమెరికా పెసిఫిక నౌకాదళాధిపతి అడ్మిరల్ నిమిట్జు గారితో సంభాషణలు జరిపితిరిగి వచ్చారు యీ దినం యీక్రింది విధంగా ప్రకటన చేశారు. సంభాషణలు అత్యంత సామరస్యంతో జరిగినవి. పెసిఫికులో మన పెట్టిచర్యలకు గడంగవలెనని విషయమై ఒక నిర్ణయానికి వచ్చాం. శక్తికొలది తోడ్పాటు యివ్వనెంచియున్న అమెరికా నౌకాదళంతో చేరి బ్రిటిషు నౌకాదళం వ్యవహరించగలదు. అడ్మిరల్ నిమిట్జు గొప్పనౌకాదళాధిపతి ఆతని ఉద్యోగులు అన్నివిధాల సహాయ్యమొసగగలరు.

పెసిఫికులో బ్రిటిషు నౌకాదళం నామకార్థంగా మాత్రమే గాక ఎక్కువ నావలే యుండగలదనిని. బ్రిటిషు నౌకాదళానికి సప్లయిల కష్టాలు లేకుండుటకు తగినఏర్పాట్లు చేయబడును. (రాయిటరు)

భారతీయుల యెడల బ్రిటిష్ సుహృద్భావము

గాంధి-జిన్నాలకు సోరెన్సన్ క్రిస్టమస్ సందేశము

లండన్, డిసెంబరు 26: కామన్స సభ్యుడును, ఇండియా లీగు కమిటీ కార్యదర్శియు నగు రెజినాల్డు సోరెన్సనుగారు రాయిటరు ప్రత్యేక విలేఖరి ద్వారా గాంధిమహాత్ముని కి, యమ్. ఏ. జిన్నాగారికిని ఈ క్రింది క్రిస్టమస్ సందేశ మొసంగిరి: ప్రతి సంవత్సరము క్రిస్టమస్ సమయమున మేము భారతదేశమునకు శాంతి, సుహృద్భావ సందేశము పంపుచున్నాము. ఈ సంవత్సర మిట్టి సందేశమంపుటలో యిటీవల కార్మికపక్షమువారు గావించియుండిన తీర్మానము నాకు బల మొసంగుచున్నది. ఆ తీర్మానము కేవలము రాజకీయ విషయములను గూర్చి మాత్రమే ప్రస్తావించినదిగాదని నా భావము. భారతదేశము ప్రస్తుత కష్టములను బాటి స్వేచ్ఛ, బాధ్యత, సంపూర్ణ వికాసముతో నలంకరు సమయమును గాంచ బ్రిటను నందలి కార్మిక పక్షము వారెంతగా ఆశముగా వాంఛించుచున్నారో తీర్మానము స్పష్టముచేయుచున్నది. ఇది యట్లుండె. భారతదేశము యెడల నాకును, చాలమంది పార్లమెంటు సభ్యులకును, చాలమంది బ్రిటిషు ప్రజలకును గల సుహృద్భావము గాంధి, జిన్నాగారలకు బాగుగా తెలియ వలెనని నేను హృదయపూర్వకముగా వాంఛించుచున్నాను. రాబోవు సంవత్సరము క్రిస్టమస్ నాటికి పండిత జవహర్లాల్ మున్నగు కాంగ్రెస్ ఖైదీలు చెరసాలలో నుండరనియు, ప్రపంచమందంతట నాగరికత నెలకొనును ననియు ఆశించుచున్నాను.

భాషాప్రయుక్త రాష్ట్రవిభజన

హుబ్లీ, డిసెంబరు 26: కర్ణాటకరాష్ట్రైకీకరణమునకు కృషిచేయు కృతనిశ్చయమును వెలిబుచ్చు తీర్మానమును గావించిన మీ దట నవమ కర్ణాటక రైకీకరణ మహోత్సవ నేడు సమాప్తమయ్యెను. స్వతంత్ర కర్ణాటకరాష్ట్రము, భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సిద్ధాంతములేని భవిష్యత్ రాజ్యాంగ విధానమును సభ్యులు నిరాకరించెదరని తీర్మానము స్పష్టముచేసెను.

టైముకు సంబంధించినది



"డి" రోజులు గడిచినై "వి" రోజులు ముందున్నవి. అన్నిరకాల పేరొందిన ఫేవర్ లూబా గడియారాలు తిరిగి లభించటానికి, కాలం కొద్దిలోనే వున్నది. అంతవరకూ యిదివరకు వలెనే దయచేసి ఓపికపట్టండి.

మీరు యిదివర కెన్నడు లేని సంతోషకరమైన నూతన సంవత్సరము కలుగవలెనని మాతో పాటు మా పేరొందిన డీలర్లు గూడ కోరుతున్నారు.

ఫేవర్ లూబా అండ్ కో., లిమిటెడ్., బొంబాయి అండ్ కలకత్తా.

FAVRE-LEUBA

నోటీసు

తెనాలి సబుకోర్టులో
O. S. 55/44.

వాది:—Tenali Sanskrit College Association, represented by its Secretary B. A. Chalapathi

ప్రతివాదులు:—ముదిగొండ మృత్యుంజయుడు వగయిరా.

1-వ ప్రతివాది ముదిగొండ మృత్యుంజయుడు.

వాది నీమీద దావా దాఖలు చేయగా నీకు నోటీసునిమిత్తం 22-1-45 కి వాయిదా అయియున్నది, సదరు తేదీన నీవు స్వయముగాగాని, వకీలువ్వారాగాని పగలు 11 గంటలకు పై కోర్టువారియెదుట హాజరై నీపరగల ఆక్షేపణలు తెలపుకొనకయెడల నీ పక్షాన్నుండు విచారించబడు నని యిందు మూలముగా తెలుపుకొనుచున్నది.

సి. హెచ్. శివరామయ్యచౌదరి,
క్లర్కు.

ప్రకటనలు

ఆల్ యిండియా విద్వత్సమ్మేళన పరీక్షలు

పై సంస్థ గవర్నమెంటు రిజిష్టర్డు. డిప్లోమాలు విశారద, భూషణ మొదలగునవి పోస్టుద్వారా స్వల్పఖర్చులతో పొందవచ్చును. పరీక్షలకు రావక్కరలేదు. వివరములకు రు 0-1-6 స్టాంపుబిల్ల సంపుకొనవలయును.

డాక్టరు యం. సూర్యనారాయణ,
గుత్తి R. S. అనంతపురము (జిల్లా).

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 1945-46 సం॥ రం॥ కృష్ణాజిల్లాబోర్డు అధీనములోనున్న లోకలు ఫండు చేపులవద్ద సుంకములు వసూలుచేయు హక్కులను శ్రీ జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారి వలనగాని వారి అనుమతిపొందిన వారివలనగాని 19-2-45 మొదలు 23-2-45 తేదీలలో వేలమువేయబడును. పూర్తి వివరములు కోరువారు కృష్ణాజిల్లాబోర్డు శకటకీగాకి వ్రాసి తెలుసుకొనవలెను.

చిలకలపూడి, 25-12-44.
యం. హుమాయూన్, ప్రెసిడెంటు.
కృష్ణా॥బో॥ చిలకలపూడి.

తూర్పుగోదావరిజిల్లాబోర్డు యాజమాన్యమున గల సంతలలో 1-4-1945 తేదీ మొదలు 31-3-1946 తేదీ వరకు పన్నులు వసూలుచేసుకొను అధికారము 21-12-1943 తేదీ తూర్పుగోదావరిజిల్లా గెజటులో ప్రచురింపబడిన మరతులకు, హద్దులకు లోబడి 21-12-1944 తేదీ తూర్పుగోదావరిజిల్లా గెజటులో ప్రచురింపబడిన తేదీలలో 3-1-1945 తేది లగాయితు ఆయా స్థలము కాలములందు తూర్పుగోదావరి జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారిచే గాని లేక వారిచే నియమింపబడిన మరివకరిచే గాని బహిరంగముగ వేలం చేయబడును.

సదరు వేలమునకు సంబంధించి పైనుదహరింపబడిన వేలపు నోటీసుకమువల కాపీలు జిల్లాబోర్డు ఆఫీసులోను, జిల్లాబోర్డు ఇంజనీయరుగారి ఆఫీసులోను, అసిస్టంటు ఇంజనీర్ల ఆఫీసులలోను, టెక్నికల్ ఆఫీసర్ల యొక్కయు, టైపన్సు యిన్సెక్టర్లయొక్క ఆఫీసులలోను వుండును. గాన వేలరములు కావలసినవారు చూచుకొనవచ్చును.

(సం.) బి. వి. సర్వారాయుడు,
ప్రెసిడెంటు, డి॥ బోర్డు॥ తూ॥ గో॥
కాకినాడ.

HONEY
Naturestonic
FOR YOU ..&OLD
PLANTERS COFFEE PROPAGANDA
GUNTUR. BRANCHES ALL OVER ANDHRA

గంటల పంచాంగం

కారణనామ: పుష్య శు॥ చతుర్దశి 944 సం॥ డిసెంబరు 28 గురువారం సూ॥ తు॥ రా 9-41 వ్య॥ తె 6-39 వర్జ్య ప 13 35 మొ 2.9 క.

సు॥ పూర్ణిమ డిసెంబరు 29 శుక్రవారం సూ॥ పూ॥ రా 8 52 ఆర్ద్రా తె 6 26 వర్జ్యం ప 3 2 మొ 4-38 క.

ఆంధ్రపత్రిక

కారణ నామ॥ పుష్య శు॥ చతుర్దశి
గురువారము

ప్రజారోగ్యం

ప్రజారోగ్య మన్నది దేశం యొక్క ఆర్థిక, రాజకీయ వ్యవహారాలకు సంబంధంలేని ప్రత్యేక విషయం కాదు. రాజకీయ స్వాతంత్ర్యం వుంటేనే గాని ఆర్థికసౌష్టవం అమరదు. ఆర్థికంగా దేశంలో లోటు లేకుండా వుంటేనే తప్ప ప్రజల ఆరోగ్యం తృప్తికరంగా వుండటం సంభవించదు. భారత దేశంలో ప్రజల ఆయుఃపరిమాణం ఇంతతక్కువగా వుండటానికి గాని, ఏటేటా వేనకువేలు ప్రజలు అనేకమైన వ్యాధులకు బలి అవుతూ వుండటానికి గాని, రాజకీయ పరాధీనతవల్ల ఏర్పడిన దుర్భర గర్భదారిద్ర్యమే ప్రధాన కారణం. ఒక్క వంగరాష్ట్రమొందవల్లనే దాదాపు 35 లక్షల ప్రజలు మరణించినప్పుడు, పుష్టికరమగు ఆహారంలేక గాని, అంటు జాడ్యాలకు లోనై గానీ అలమటించేవారు దేశంలో ఇంకెంత మంటారో వూహించవచ్చు. కాబట్టి, ప్రజారోగ్యం దరహం మీద అభివృద్ధి చెందవలెనంటే రాజకీయాధికారం ప్రజలకు లభించి, ఆర్థికంగా దేశం సర్వసంపన్నం కావాలి.

వైద్యసహాయం మాట యోచించినప్పటికిన్నీ, తక్కిన నాగరక దేశాలన్నిటికంటె ఇండియా అధమాధమ స్థితిలో వున్నది. ఇండియా జనసంఖ్యలో విశేష భాగం గ్రామవాసులు. ఇండియాలో వుండే ఏడులక్షల గ్రామాలకు గాను, పదిహేను గ్రామాలకు ఒక్కొక వైద్యుడున్నాడు. హిందూదేశంలో వైద్యవిద్య యందు శిక్షణలైన 45,000 మంది భిషక్కులలో 35,000 మంది నగరాలు, పట్టణాలల్లో నివసించే వారవటంచేత, గ్రామసీమల్లో నివసించే ప్రజలలో 32 వేల మందికి ఒక్క డాక్టరు చొప్పున లభించటం కూడా దుర్లభమే. ఇంగ్లండు మొదలైన ఇతర దేశాల ఆదర్శాన్ని అనుసరించేట్లయితే, కనీసం వెయ్యింటికి ఒక్క వైద్యుడన్నా వుండటం అత్యవసరం. ఈ లెక్కను దేశం మొత్తంమీద నాలుగు లక్షలమంది సుశిక్షితులైన వైద్యులు దేశంలో తయారు కావలసివుంటుంది. యుద్ధానంతర పునర్నిర్మాణ విధానాలలో భారత ప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వాలుగాని ఈ సమగ్రదృష్టితో ప్రజారోగ్యాన్ని వృద్ధి పరచేటందుకు ప్లాను చేస్తున్నట్లు తోచదు. ఈ పూర్వాపర సందర్భాలన్నిటినీ పరికించి, డాక్టరు జీవరాజ మెహతాగారు ప్రస్తుత పరిస్థితులపట్ల ఆందోళనను ప్రకటించడంలో ఆశ్చర్యమేమీ లేదు.

రోగులకు చికిత్స చేయడం కంటెకూడా, రోగాలను వారించేటందుకై ముందుగా యత్నించటం వాంఛనీయమని అందరూ అంగీకరించిన విషయమే. ఇందుకు ప్రజల ఆహార, నివాస పరిస్థితులు, విశ్రాంతి, పనిపాటలు, అలవాట్లు మొదలైనవన్నీ యథానుకూలంగా సంస్కరించబడాలి. ప్రాథమిక ఆరోగ్యసూత్రాలను గురించి ప్రజలలో విరివిగా విజ్ఞానం వ్యాపింపజేయాలి. డాక్టరు మెహతాగారన్నట్టు, ఈ పని లన్నిటినీ నిర్వర్తించ జాలినవారు ప్రభుత్వం వారు ఒక్క, అన్యులిందరు చాలరు.

రమారమి నూటికి 90 వంతులు భారత ప్రజలు పల్లెటూళ్లలో నివసించేవారని. పైన చెప్పివున్నాము. వీరికి నిపుణమైన వైద్యసహాయం అమరటం లేదని పైన వివరించిన లెక్కలవల్లనే విశదమైంది. గ్రామప్రజలకీ నాటివరకూ వాడుకలోను, అందు బాటులోనూ వున్నవి ఆయుర్వేదం, యునానీ మొదలైన దేశీయ వైద్యవిధానాలు మాత్రమే. ఆంగ్ల వైద్యాన్ని ఆదరించినట్టు ప్రభుత్వంవారిప్పటికీ దేశీయ వైద్య విధానాలను ప్రోత్సహించలేదు. మద్రాసు ప్రభుత్వంవారు ఆయుర్వేదాన్ని శాస్త్రీయ పద్ధతిగా ఆమోదించి, దాని బోధనకై పాఠశాలను స్థాపించినప్పటికీ, దేశీయ వైద్యవిధానం పట్ల ప్రభుత్వం ఇంతవరకు సవతితల్లి ప్రేమనే ప్రదర్శిస్తున్నది. ఈ రాష్ట్రానికి సంబంధించిన ఆరోగ్య వైద్యశాఖల పునర్నిర్మాణ కార్యప్రణాళికలలో దేశీయ వైద్యవిధానానికు తగిన స్థాన మివ్వవలసిందని భారత వైద్య పరిషత్తువారు ప్రభుత్వం వారికి అంపుకున్న విజ్ఞప్తి ఈ సందర్భంలో గమనించదగింది. తరతరాలుగా దేశీయవైద్యపద్ధతులకు ప్రజలు అలవడి వుండటం చేతనూ, విదేశీ వైద్య విధానం కంటె దేశీయ వైద్యం ఏ విషయంలోగాని తీసిపోదని స్థాపించబడటం చేతనూ, మీకు మిక్కిలి ఆంగ్ల వైద్యంకంటె దేశీయ పద్ధతులే ప్రజలకు చాలా లభ్యమవ్వడం హేతువుచేతనూ, ప్రభుత్వంవారు ఈ విధానాలను అనాదరణ చేయటానికి ఏమాత్రం అవకాశంలేదు. భాషా ప్రయుక్త పద్ధతిని దేశీయ వైద్య పాఠశాలల సంఖ్యను పెంచినచో బాగుండునని, గ్రామ్యయోధులు, పోస్టుగ్రామ్యయోధులు శిక్షణకూడా ప్రవేశపెట్టవలసిందని పరిషత్తువారు చేసిన సూచనలు ప్రభుత్వం వారు తప్పక యోచిస్తారని నమ్ముతున్నాము.



గత శని, ఆదివారాల్లో తెనాలిలో జరిగిన న్యాయవాదుల పరిషత్తు పదవ సమావేశం అధ్యక్షులు కొటారి వెంకటేశ్వరరావుగారిని, ప్రారంభకులు శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావుగారిని, నవ్యగ్రంథ ప్రదర్శన ప్రారంభకులు రావి సత్యనారాయణగారిని పురవీధులల్లో ఊరేగించుతూ వున్న దృశ్యం.

మహాత్మునికి సంపూర్ణ విశ్రాంతి అవసరము

దగ్గు, అప్పుడప్పుడు జ్వరము వచ్చుచున్నది

వైద్యుల ప్రకటన

వార్ధా, డిసెంబరు 26: నేటి మధ్యాహ్నము గాంధిమహాత్ముని బాగుగా పరీక్షించి డా॥ గిల్డర్, డా॥ కజ్జర్, డా॥ సుశీలానాయర్ గారలు ఈక్రింది ప్రకటన గావించుచున్నారు: ఇన్ఫ్లుయెంజా జ్వరం తరువాత మహాత్ముడు శ్వాసనాళ వ్యాధిచే బాధపడుచున్నాడు. ఇందువల్ల ఆయనకు ఊపిరిసలుపక దగ్గువచ్చుచున్నది. ముఖ్యముగా, మాటాడ బ్రయత్నించినప్పుడు దగ్గు విపరీతంగా వచ్చుచున్నది. అప్పుడప్పుడు కొద్దిగా జ్వరము కూడ తగులుచున్నది. ఈ వ్యాధి ఆయన కు బలహీనత, ఆయాసము కలిగించుచున్నది. పొత్తికడుపులో కొంకిపుకును కున్నుకు క్రిము లింకను వున్నవి. రక్తపరీక్షలు యిదివరకు కంటె ప్రస్ఫుటముగా కనుపించుచున్నది. శాంతికాలమువరకుకూడ ఆయనకు సంపూర్ణముగ విశ్రాంతి అవసరము. ఆయన స్థితి చాల అభివృద్ధి కాయనివరకు సాధ్యమైనంతవరకు మాట్లాడుట మానవలసినదని మా నిశ్చితమైన పూర్తిగా ఆరోగ్యం కోలుకొనువరకు మహాత్ముడు లేఖలు మాత్రమే వ్రాయగలనని, ఇంటర్వ్యూలిచ్చుటనిగాని అభిప్రాయలను మిత్రులను ప్రార్థించుచున్నాము."

డా॥ సుశీలానాయరు ప్రకటన

వార్ధా, డిసెంబరు 26: డా॥ సుశీలానాయరుగారు ఈ క్రింది ప్రకటన గావించిరి: దగ్గర్ల మహాత్ముని కలవరచున్న బాధ యిదివరకుకంటె కొంచెకువగానున్నది. రాత్రి ఆయన యొక్క వక్షకాలు నిద్రపోవుచే నేటి ఉదయము ఆయన ప్రాణమునకు కొంత హాయి చిక్కినది. దినమున కొక్కసారి ఆయన కొంచెముదూరము వెళ్లుటకు వెళ్లుచున్నాడు. ప్రతిరోజు మధ్యాహ్న సమయమున ఆయన మామూలు నూరిరిగా లేఖలువ్రాయుచున్నాడు. జనవరి మాసములో తమకు ఇంటర్వ్యూలివ్వవలసినదని ప్రార్థించుచు చాలమంది లేఖలు వ్రాయుచున్నారు. జబ్బుగానుండుటచే మహాత్ముడు యథాపూర్వముగా పనిపాటలు నిర్వర్తించుట యింకా కొంతకాలము వరకు సాధ్యము కాదని విలేఖరులకు గ్రహింపవలెను."

శ్రీ చండీప్రసాద్ వైద్యగారు గూడ మహాత్ముని వైద్యము చేయుచున్నారు. దగ్గరగు ఆయన ఒక ఆయుర్వేద పత్రికకు నిచ్చెను.

శ్రీ శాంతిలాలు ముంజాగారును, స్వామి ఆనందగారును నేటి ఉదయము యిప్పటికి వచ్చి, సేవాగ్రామ్ వెళ్లిరి.
(యు ప్రె)

కొత్త అరుపుతపులు చట్టం

అమెరికా, రష్యా, బ్రిటన్, కెనడా దేశాలు నిర్వచించుకున్నాయి

వాషింగ్టన్, డిసెంబరు 26: అమెరికా, రష్యా, బ్రిటన్, కెనడాలు కొత్త అరుపుతపులు చట్టాన్నొకదాన్ని అనుసరిస్తున్నాయని అమెరికా దేశీయాంశ మంత్రి ఎడ్వర్డ్ స్టెట్టినియస్ నిన్న పత్రికలవారితో అన్నాడు. ప్రస్తుతం ఉన్న అరుపుతపులు తెలిసి అర్థత ప్రస్తావనలు ఏర్పాటుకంటే బహుకష్టం వన్నవారి అవస్థనుబట్టి, 1944 జనవరి కొత్త ఏర్పాటులను పరిస్థితి పాటించాలని అయన అన్నాడు.

ఏజాతికీలేనిమాంద్యం తెలుగువారికి పట్టింది

జాతికి భాష జీవగర్ర

నిజాంరాష్ట్రాంధ్ర సారస్వత పరిషత్తు వార్షికోత్సవము.

నిజాంరాష్ట్రాంధ్ర సారస్వత పరిషత్తు వార్షికోత్సవం గోల్కొండ పత్రికాధిపతులు సురవరం ప్రతాపరెడ్డిగారి అధ్యక్షతను వరంగల్‌లో నేడు ప్రారంభమైనది. రాజాబహద్దర్ వెంకటరామా రెడ్డిగారు ఉత్సవముల ప్రారంభించిరి. ఉదయరాజు రాజేశ్వరావుగారు ప్రతినిధులకు, ప్రముఖులకు, ఇతర అతిథులకు స్వాగతమిచ్చిరి.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు ఉదయరాజు రాజేశ్వరావుగారి ఉపన్యాసాంశము.

"మనవారిని మాతృభాషాపాత్రులను జేయు సంకల్పముతో ఈ పథము జనపబూనితిమి.

సాహిత్యోపాసకులను, కవులను, పండితులను గౌరవించువారు వ్రేళ్లపై లెక్కపెట్ట దగినంత మందిరేయున్నారు. ఈ కారణమునే మన సారస్వతము ఎంత యభివృద్ధి నొందవలయునో అంత యభివృద్ధి నొందుటలేదు.

ఆంధ్రుల సంస్కృతికి కేంద్రభూమిగా ఓరుగల్లు పేర్కొనక గన్నది. ఇట్టి చోట ఈ వార్షికోత్సవము ఒక పెద్దయెత్తున జరుగునేని ఈ ప్రభావకాశము పురస్కరించుకొని ప్రచ్ఛన్నముగా నున్న విజ్ఞానవిధులు, కవులు పండితులు బైటపడుదురని మా విశ్వాసము.

జాతికి భాష జీవగర్ర. జాతీయజీవితరంగమున భాషకు ప్రధానస్థానము గలదు. మాతృభాషని విస్మరించినజాతి సజీవముగా నిలువజాలదు.

మన జాతియందు ఏ జాతియందులేని మాంద్యము క్రమ్ముకొన్నది ఆకారణమున ముందునకు సాగకున్నాము. ముందజవేయుటకు కొండొక ప్రతిబంధ ముండవచ్చును. అది ఉత్సాహపరులకు లెక్కలోనిదికాదు. భూగర్భమున నాటినగింజ భూమిని పెకల్చుకొని తేజోవిభాకిరచ్చి వ్యాపింపజూచుచున్నది. తక్కిన దేశములన్నిటి నియమములను ముందులకు వాయువేగమున పరుగెత్తుచున్నవి. మనముమాత్రం ఎక్కడ నిల్చితిమో అక్కడనే నిల్చితిమి. పురోగమించు సంకల్పమైనను మనలో నంకురింపకున్నది.

మనభాషయం దెట్టి నవ్యతయు పొడగట్టుటలేదు. నూతనతను ఆపేక్షించు రచయితలేకాలది మందియోయున్నను వారిని పురాతన మూఢభక్తులు తుక్కుపరచి తూలనాడుచున్నారు. పురాతనుల అపూర్వపాండిత్య నైశిత్యము నుబుతింపలేక అనుజాతీయులు వారిని త్రోసిరాజని దూరుచున్నారు. దీనితోనే మన కాలముగడుచుచున్నది. ఈవైమన్యము తొలగినగాని మన సాహిత్యకారము సుస్థిరపడదు.

మనదేశమందలి ధనికులధనము పండితుల పాండిత్య యథోచితముగా వినియుక్తమగుటలేదు. ప్రతిభావైదుష్యము అందులకు కారణము. ప్రతిభ పెంపొందుటకు దేశాటనము దత్తభాషాప్రవేశాలు ప్రధానసాధనములని పెద్దలు చెప్పుదురు."

రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారి ప్రారంభోపన్యాసం

(సి. రా. సారస్వతపరిషత్తు యొక్క ద్వితీయ మహాసభను ప్రారంభిస్తూ శ్రీ రాజాబహద్దరు వెంకట రామారెడ్డిగారు చేసిన ఉపన్యాసాంశము)

ఈ సమావేశమును ప్రారంభించువారు పండితులై మాతృభాషకు సేవచేసినవారు అయి యుండకలయును. దీనికి విశిష్టముగా, నారంటివానిని ఈ కార్యమునకై పరిషత్తు కార్యకర్తలు ఏర్పరచినారు నేను పండితుడనుకానను. పుస్తకములు వ్రాసి సేవచేసిన వాడనుకానను.

మహోన్నతపథంలోనిచిన మన ప్రభువులు హుజూర్ గారు రాజ్యంలో ఉన్న అన్నిభాషలు వృద్ధిపొందవలెనను ఉదారభావము కల సజ్జనులు. ఈ స్థానినియా విశ్వవిద్యాలయముద్వారా ఆంధ్రభాషకు తగిన ఆదరములు కలిగించుచునే యున్నారు. అయినప్పటికీ రాజ్యములో వాడుకయందున్న భాషలు చాల ఉన్నందున ప్రభుత్వమువారు చేయు దానికంటె ప్రజలు తమ తమ భాషలకొరకు ఎక్కువ పనిచేయవలయును.

మనపరిషత్తు సేవయొక్క వివరములు తెలిసిన తరువాత మన ప్రభుత్వమువారు మనపై ఈ పథకము తప్పక చూపియుపకారపరిషత్తు పరీక్షలకు కాలక్రమమున వారు అంగీకరించి గౌరవించుదురని నాకు విశ్వాసమున్నది.

దేశములోని గవర్నరులకు వర్తకులు, కారులు పరిషత్తు పోషించవలయును. ఆంధ్ర పాఠశాలలకొరకు లక్షరూపాయలు సభకు విచ్చేసిన శ్రీ సెందా కొండయ్యగారి వంటివారు కొలువు ఇంకను అనేకులు పడుచున్నారు. అట్టివారు ఈ పరంగల్లులోనే యున్నారని తలచెదను. వారి నామములు బయలుపరుచుచున్నాను. ఎగసుచూచుచున్నాను.

గ్రీసు

1 వ పేజీ తరువాయి

టకు వెళ్లిపోయారు. సమావేశం మరుసటి డమాస్కినోస్ అధ్యక్షతన సాగింది.

సమావేశములో పాల్గొన్నవారు

సమావేశంలో ఈలాస్ ప్రతినిధులు సియోర్జాస్ సియాంటాస్, గ్రీస్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి, ఈలాస్ కేంద్రసంఘసభ్యులు, కేంద్రసంఘ కార్యదర్శి పార్టీపాలైడ్స్ పాల్గొన్నారు. సోవియట్ సైనిక రాయబారవర్గ నాయకుడు, ఫ్రెంచిరాయబారికూడా హాజరైనారు. పపాండ్రో, గ్రీసు సైన్యాధిపతి జనరల్ ప్లాస్టిరాస్, అభ్యుదయపక్ష నాయకుడు కఫాన్‌క్రిస్, మితవాదనాయకుడు కఫాలిస్, రాజకీయేతర పక్ష నాయకుడు మాక్సిమోస్, విదేశాంగసహాయ కార్యదర్శి డ్రాగోమిస్ కూడా పాల్గొన్నారు.

సమావేశం జరిగేస్థలం చుట్టుపటలాలా భాగం నిర్మానుష్యమైపోగా బ్రిటిషుకవచ శకటాలు వీధులలో గస్తీతిరిగాయి. బ్రిటిషు మిలిటరీపోలీసులు పారాషూట్ దళాలు కూడా గస్తీతిరిగాయి. పైన విమానాలు కూడా గస్తీ తిరిగాయి.

చర్చిల్ ప్రసంగం రెండుసార్లు

సమావేశంలో చర్చిల్ రెండుసార్లు ప్రసంగించాడు. ఈలాస్ ప్రతినిధులు ఒక గంట ఆలస్యంగా రావడంవల్ల ఇట్లా చేయవలసివచ్చింది. నగరంలో పోరాటంవల్లనే వారికి ఆలస్యమయింది. ప్రసంగంలోని విషయాన్ని గ్రీసుభాషలో చెపుతానని అధ్యక్షుడు అన్నాడుగాని చర్చిల్ తనే మాట్లాడాలన్నాడు. చర్చిల్ ప్రసంగం ప్రారంభించేసరికి దూరాన ఫిరంగుల ధాం, ధాం లూ మరుసుపాకుల టకటకలూ ఒక్కసారి ప్రారంభమైనాయి. ఒక పొడుగాటి, ఆట్టేవెల్పులేని, బల్లకుటూటూ కూర్చున్నారు ప్రతినిధులు. హరికేన్ దీపం పెట్టుకున్నారు. చర్చిల్, డమాస్కినోస్, పపాండ్రో, పార్టిసాలైడ్స్ ప్రసంగాలు చేశారు. సమావేశంలో ఎవరివద్దా ఆయుధాలు లేవు. సమావేశపుగదిలో ప్రవేశించేముందు ఈలాస్ ప్రతినిధులను బ్రిటిష్ ప్రధాన కార్యాలయానికి తీసుకుపోయి ఆయుధాలను అక్కడ పెట్టమని అర్థించారు. రెండోపక్షంవారు కూడా అదే విధంగా తమ ఆయుధాలను వదిలివేశారు. సమావేశంప్రారంభం కానున్న సమయంలో బ్రిటిష్‌టాంకులు ఏథెన్స్‌లోని ఒమోనియా చౌకులో కాల్పులు సాగించాయి. సమావేశం జరిగే స్థలాన్ని గురించిన వివరాలను చాలా రహస్యంగా ఉంచారు సమావేశానికి చర్చిల్ కవచశకటంలో వెళ్లాడు. రోడ్డుమీదనుంచి ప్రజలను పర్దేశారట. పరిసరంలోని ప్రతిమలు, పుర్దా కవచశకటాలను కాపలా ఉంచారట. ఐనప్పటికీ ప్రజలు ఇళ్ల చప్టాలమీద నిలబడి చర్చిల్ శకటయెదుట తమ సంతోషం వెలిపుచ్చారట. దానికి జవాబుగా చర్చిల్ తన చేతికర్రను ఆడించాడట.

చర్చిల్ ఇక్కడికి వచ్చాడని తెలియడంతోడనే, బ్రిటిష్‌వారి ఆధీనంలోఉన్న ఏథెన్స్‌లోని ప్రజలు వేలకొలది మంది ఇళ్లల్లోంచి వీధులలోకి రా మొదలు పెట్టారట మూడునాలుగు ఈయగ్య ప్రజలు ఇట్లా వీధులలోకి రావడం ఇదే మొదటట. నిర్మానుష్యంగా ఉన్న వీధులలో ఒక పెద్ద ప్రదర్శనం జరిగిందట. ఈలాస్‌ను వదలిపెట్ట దని నినాదాలు చేశారట. ఉత్సాహంతో బ్రిటిష్ రాయబారి కార్యాలయం చుట్టూ మూగారట ఈ ఇనుపఒక్కరోజులో ఈలాస్‌వారు ఎనిమిది వేల మందిని హోమీగా తీసుకున్నారట.

చర్చిల్ డమాస్కినోస్ సంభాషణలు

చర్చిల్ డమాస్కినోస్ నిన్న సాయంత్రం మూడుగంటలసేపు సంభాషించారు.

ఏథెన్స్, పైరేస్‌లలో పరిస్థితి

ఏథెన్స్, పైరేస్‌లో బ్రిటిష్ సేనలు ఇంకా చాలా ప్రాంతాన్ని నిర్మానుష్యం చేశాయి. ఈ ప్రాంతంలోని పౌరులకు ఆహారపదార్థాలు పరిశీలనచేయడం పెద్ద ఎత్తున జరుగుతోంది.

ఎథెన్స్‌లో జనరల్ స్కోబీ సేనలు సెనక్కు సెనక్కు నడుస్తున్నాయి. ఇతర భాగాలలో విశేషం ఏమీ లేదు.

బ్రైటాన్ హోటల్‌ను పేల్చేయత్నం

గ్రాండ్ బ్రెటాన్ హోటల్‌ను పేల్చివేయడానికి ప్రయత్నం జరిగింది. కాని ముందుగానే ఈ ప్రయత్నం విషయం వెల్లడై అపాయం తప్పింది. ప్రమాదం జరిగినట్లయితే, ఆహోటలు, ఎదురుగా ఉన్న పోలీసు ప్రధానకార్యాలయం, పరిసరంలోని ఇళ్ళు భాగాలప్పడే.

ఏథెన్స్‌లోని ఈయూరోపా ఈపోరాటాలు ఆరంభమైనప్పటినుంచి చాలాప్రాధాన్యంగా ఉంటూ వచ్చింది. సమాండ్రో ప్రభుత్వం ఇక్కడికి వెళ్లిపోవడంతో జనరల్ స్కోబీ, అతని కార్యోద్యోగులు చాలమంది ఇక్కడే బసచేశారు.

సమస్త ప్రయత్నములు జయప్రదములు కావలయునని మనఃపూర్వకముగా ప్రజలను ప్రార్థించుచు మహోపకారం ప్రారంభించుచున్నాను.

కీ॥ శే॥ సర్ యం. స్టాతాంగారు

మదరాసు, డిసెంబరు 27: మదరాసు ప్రభుత్వ విద్యాశాఖ డైరెక్టరు సర్ యం. స్టాతాంగారు నేటిదినం ఉదయం సంగం బాకంలో తమ ఇంటియందు మరణించిరి. సాయంకాలము 4-30 గం అంత్యక్రియలు జరుగును. వీరి గౌరవార్థమై విద్యాశాఖ కార్యాలయం నేడు మూయబడెను. వీరు దీర్ఘకాలం ప్రభుత్వపు విద్యాశాఖలో పని చేసియుండిరి.

రసాయనపు ఎరువుల ఫాక్టరీ

ఒకటి చాలదని మదరాసు ప్రభుత్వం

మదరాసు, డిసెంబరు 26: మదరాసు ప్రభుత్వం యుద్ధానంతర పునరుద్ధరణ పథకములు ఉపసంఘం 21 వ తేదీన అడ్వైజరు రామమూర్తిగారి అధ్యక్షతను జరిగినపుడు రసాయనరువులు ఉత్పత్తిగూర్చి చర్చింపబడెను.

అమోనియం సల్ఫేటు తయారుచేసే ఫాక్టరీ ఇండియా అంతకు ఒక్కటి చాలదనియు, దక్షిణ ఇండియాలో వేరొక ఫాక్టరీ స్థాపించాలనియు ఇండియా ప్రభుత్వానికి ఘట్టిగా చెప్పాలని సర్. ఆర్. కె. షణ్ముగం చెట్టిగారనిరి. సిమెంటు పరిశ్రమను వేరువేర ప్రాంతాల స్థాపించి ప్రాంతీయ నిధజన చేయడంవలన లాభించదనియు యీ ఎరువులగూర్చిగూడ అట్లు చేయాలనియు నుడివిరి.

ఇండియా ప్రభుత్వవారు రెండో ఫాక్టరీ ద. ఇండియాలో స్థాపించుటగూర్చి అపుడే యోచిస్తున్నారని అధ్యక్షులు తెలిపిరి. సభవారు రెండో ఫాక్టరీ ద. ఇండియాలో స్థాపించాలని కోరుచు తీర్మానించిరి.

ఫాక్టరీ బెజవాడ చేరువనుండును

ఢిల్లీ, డిసెంబరు 25: రసాయనపు ఎరువుల పరిశోధన సంఘంవారి శిఫార్సుపై ఇండియా ప్రభుత్వంవారి నిర్ణయాలు త్వరలో ప్రకటింపబడతాయన్నవి.

మొదట 30000 టన్నులు సూత్రమీ అమోనియం సల్ఫేటు తయారుచేసే యంత్రము ఇండియాలో స్థాపించాలనియు అది సం॥రాష్ట్రంలో నుండాలనియు నిర్వాణ సంఘంవారు శిఫార్సు చేశారు కాని వారు వివిధప్రాంతాల అవసరాలు పరిశీలింపబడిన పిమ్మట మొత్తం 5,00,000 టన్నులు తయారుచేయించాలని ప్రభుత్వంవారు నిశ్చయించిరి.

ఉత్తర ఇండియాలోని కర్మాగారం నీహారులో ధనబాదు జిల్లాలో సిందియందు స్థాపించబడును. అచట యుద్ధపదార్థాలు రెండును విరివిగా లభించును బొగ్గుకూడా కలదు కనుక రైల్లరవాణా ఒత్తిడి తగ్గును. అందు 350,000 ట ఉత్పత్తి అగును.

మిగిలిన దక్షిణ ఇండియాలో ఒక ఫాక్టరీ స్థాపించితయారుచేయుటకు నిశ్చయించిరని తెలియుచున్నది. స్థలనిర్ణయం మదరాసు, బొంబాయి, మధ్యరాష్ట్రములు కలసి జరుపును. బహుశః బెజవాడ చేరువయందును. అనట యుద్ధపదార్థములకు ఎంత వరకు అవకాశములు గలవో తెలుపరాష్ట్రప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం కోరింది. ఈ కర్మాగారాలు ప్రభుత్వంవారే స్వైక పరికరముల కర్మాగారములవలె నడిపింతురు. యంత్రాలు కొనితెచ్చుటకు త్వరలో కొందరిని ఇంగ్లాండు పంపుదురు.
(వ. వి.)

బెంగుళూరు ఎక్స్‌ప్రెసునిలుపుదల

జనవరి 1 వ తేదీ వారమంతా మద్రాసులో ఉదయం 10-55 గంటలకు బయలుదేరి బెంగుళూరు 7½ కు అరాతి చేరే మద్రాసు బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ మరుసటి యీ॥ కు నిలుపబడినట్లు ఎం. యస్. ఎం. రైల్వే అధికారులు తెలుపుచున్నారు. ప్రయాణీకులు మరొక బస్సు లేదా ఉపయోగించుకొనగలరు.

WANTED

WANTED FOUR S. S. L. C Trained Lady Teachers, Two B. A., L. Ts or B A., B. Es with English and Mathematics and Science or English History and Geography for the posts of 1. Headmistress in the Secondary Grade Training Section from June 1945. 2. Assistant Teacher. Apply to the Principal, Diocesan Girls High School, Bezwada.

వేలం నోటీసు

కృష్ణాజిల్లా, నన్నవరం తాలూకా కలవపామర్రు గ్రామములో, వ్యయ్యూరు జమీందారిణిగారి డెట్టాపల్లంభూములు విక్రయించబడును ఈ దినమ అడ్రెస్సులో తెల్సిన తెలుసుకొనవచ్చును.

మేనేజరు, వ్యయ్యూరు ఎస్టేటు, నూజివీడు, కృష్ణాజిల్లా.

నోటీసు

సోంపేట పంచాయితీ బోర్డువారి సెం 8 రు ది 15-12-44 గల తీర్మానమ ననుసరించి, సోంపేట పంచాయితీబోర్డు యేరియాలో తూర్పుదిశను వున్న దాస చెరువు, కోటిగాని చెరువులపైని మదరాస లోకలుబోర్డుల ఆక్షక్రింద సోంపేట పంచాయితీబోర్డువారు సదర చెరువులను పరిపుష్టతగా నుంచుటకున్న, దాహోదకములకు పనికివచ్చునట్లు చేయుటకున్న, వాటిపైని అధికారము చలాయించవలసి యున్నదిగాన యిందును గురించి యెవరికైనను అభ్యంతరమున్నయెడల 10-1-45 తేదీలోగా యీ దిగువ అధికారి యెదుట తెలియపర్చుకోవలెనని యిందుమూలంగా నోటీసు యివ్వడమైనది. లేదా సదరు చెరువులపైని అధికారము బోర్డువారికి చెందును.

సోంపేట, 18-12-44 } ఎస్. నీతారామయ్య, యెగ్జిక్యూటివు ఆఫీసరు, పంచాయితీబోర్డు, సోంపేట.

అమ్మకము

శ్రీధనలక్ష్మీ రైసుమిల్లు-ఉంగుటూరు చిమ్నీగొట్టములు 30", 28" పొడుగుమీటరు సైజు 75 అడుగుల పొడవు. అమ్మకమునకు ఉంగుటూరులో సిద్ధముగా నున్నవి వివరములకు బంగారు భీమరాజు, పాస్టెర్, కాకినాడ.

కావలెను

వ్యాపారమునకు నిజముగా కష్టపడి చురుకుగా పనిచేయగల అభ్యర్థులు కావలెను. అన్నిరకముల ఉత్తరువరకపు నీలగిరుల టీలకును, అన్నిరకముల, అన్నిసైజుల కాగితపు ప్యాకెట్లకును అడ్డగ్లు వేగలిగియుండవలెను. పోటీకి నిలవగల ధరలు, ఆకర్షణీయమయిన మరకులు. వివరములకు:

The Bluehills Tea Company, Mettupalaiyam, Nilgiris

బహిష్టు ఆగినచో!

కమల పిల్సు

అతి శీఘ్రం ఫలితముగా నవరించి గుణము నిచ్చును. రు 3/4. తపాలఖర్చు 12 అణాలు. ఏజెంట్లు కావలెను. వానా అండ్ సన్సు, 187, హారిస్ రోడ్, మద్రాసు.

గనోక్వెల్

అన్నిసెగలను అద్భుతముగ త్రగ్గించును. అన్ని మందుల షాపులలో దొరకును. ఈశ్వర ఫార్మసీ, మద్రాసు.

బహుమానము రు. 1,000.

మెనోలైన్ పిల్సు అనేకరోజులుగా నిలిచిపోయిన ఋతుస్రావమును ఒకేదినములో చక్కపరచును. వెల రూ. 5-8-0 మెన్సోలైన్ స్పెషల్ ఋతుస్రావమును వెంటనే తేకూర్చుశక్తిగలది వెల రు. 12-4-0 గ్యారంటీ: సాంధ: 2 సం॥ తాత్కాలికముగా గర్భనిరోధానికి గొప్ప ఔషధము. వెల రు. 5-4-0. నిరంతర గర్భనిరోధమునకు రు. 10-4. వీటవల్ల గుణములేదని నిరూపించువారికి రూ. 1000 బహుమానము.

KAVIRAJ L. SINGHA, (A.P.M.) Gawalmandi, LAHORE, 3 (2-91)

సహకారోద్యమం సరిగా సాగలేదు

"రాక్‌ఫెల్ పాయినీర్సు" శతవార్షిక వర్ధంతి

భీమవరం, డిసెంబరు 22: ప్రపంచములో నూరు సంవత్సరాలక్రితము పీడిత ప్రజానీకాన్ని ఉద్ధరించుటకు సహకారోద్యమ బీజములు నాటిన "రాక్‌ఫెల్లా" మహాశయుల శతవార్షిక వర్ధంతి నిన్నటి దినమున సహకారోద్యమ నాయకులు శ్రీ పాలకోడేటి సరుగూర్తిగారి అధ్యక్షతను జరిగింది.

'ప్రపంచములో యంత్రోత్పత్తి మూలకంగా ఇంగ్లాండు దేశము కార్మిక కర్షకులు బహుదీనస్థితి! వచ్చారు. ధనికవర్గ స్వప్రయోజనాలు దీనజనులను మధ్యతరగతివారిని బహు నీచస్థితికి తీసికొనివచ్చాయి. ధనికవర్గము ప్రజానీకాన్ని పీడింపసాగింది. అటువంటి సమయములో 1844 సం॥లో రాక్‌ఫెల్లా అను చోట 28 మంది పుట్టుతో 28 పౌండ్ల పెట్టుబడితో సహకారోద్యమానికి బీజాలు నాటవలసినది పీడిత సంఘోద్ధరణకు పూనుకొన్నారు. ఆ ఉద్యమం ప్రపంచం అంతటా అనేకశాఖల వ్యాపించి మానవసంఘాన్ని ఉత్కృష్టస్థితికి తేతోన్నడుతూంది. సంఘంలో ధర్మనియతికి చేయూతనొసగుచున్నది. ఇతర దేశాలలో ఈ ఉద్యమం ప్రజల చేతులలో చక్కగా నడుస్తున్నది కాని మన దేశంలో ఈ ఉద్యమం గవర్నమెంటు స్వాధీనంలో నుంది. ప్రజాసామాన్యానికి అంతగా ఉపకారిగా లేదు. ఒక ప్రక్క గవర్నమెంటు, మరొకప్రక్క పార్టీకక్షులు, కులకిత్వాల మూలంగా ఈ ఉద్యమం మహదాదర్శాలను కోల్పోయింది. మనదేశంలో సహకారోద్యమము జయప్రదంగాలేదు కాబట్టి రాక్‌ఫెల్లాలో నూరు సం॥రాల క్రిందట ఈ దినమున సమావేశమై ప్రారంభించిన ఆ మహాశయుల ఉన్నతాదర్శాలను దృష్టి నుంచుకొని, పార్టీకక్షులు, కులకిత్వాలు విడనాడి సంఘోన్నతికి, జాతోద్ధరణకు పూనుకొందురని ఆశిస్తూ అధ్యక్షులు తమ అనుభవాలను ఉపన్యసించారు.

కృష్ణాజిల్లాలో ఇరిగేషన్ సభలు

కృష్ణాజిల్లా రైతుసంఘ ప్రధాన కార్యదర్శి కొత్రగడ్డ రాజగోపాలరావుగారు ఇలా వ్రాస్తున్నారు: "కృష్ణాజిల్లాలో తాలూకా ఇరిగేషనుసభలు జనవరి 6 వ తేదీన ప్రారంభమవుతాయి. బెజవాడ తాలూకాసభ జనవరి 6 వ తేదీన, గన్నవరం తాలూకాసభ జనవరి 8 వ తేదీన, గుడివాడతాలూకాసభ జనవరి 18 వ తేదీన, కైకలూరు తాలూకాసభ జనవరి 19 వ తేదీన, బందరు తాలూకాకు, దివితాలూకాలో కొంతభాగానికి చెందిన సభ జనవరి 22 వ తేదీన, దివితాలూకాసభ జనవరి 23 వ తేదీన జరుగుతాయి. ఈ సభలన్నీ 4 వ తేదీలలో పగలు 2 గంటలకు తాలూకా కచ్చేరీ వద్ద జరుగుతాయి. దివితాలూకాసభమాత్రం చల్లపల్లిలో ట్రాన్సపోర్టు బంగాళాలో జరుగుతుంది. ఎగ్జిక్యూటివ్ యి జనీయరుగారు, ఇతర పి. డబ్ల్యు. డి. ఆఫీసర్లూ యీ సమావేశాలకు వస్తారు.

గ్రామగ్రామానుంచి రైతుల ప్రతినిధులు యీ సమావేశాలకు హాజరై, తమ తమ గ్రామాల్లో సాగుబడి జరుగుతున్న స్థితి ఎలాంటి నీటియిబ్బందులు కల్గుతున్నవో, వాటిని నివారించుటకుగాను ఎక్కడెక్కడ కొత్తకాలువల నేర్పాటు చేయవలెనో, ఏయే కాలువలకు మరమ్మతు చేయవలెనో, ముందు నివారణకై ఎలాంటి ముందుగనీటి వసతుల నేర్పర్చవలెనో, పంటల నెక్కువగా పండించుటకుగాను యేయే భూములను కొత్తగా అచ్చుకట్టులో చేర్పించవలెనో తెలియపర్చుకోవలసినదిగా కోరుతున్నాను. సభలు జరుగునాటికి ముందుగనే తిమకమ యిబ్బందులనుగురించి నేరుగా బెజవాడలోని జిల్లా రైతుసంఘ కార్యాలయానికి, ఎగ్జిక్యూటివ్ యింజనీయరుగారికి తెలియపర్చితే, ఆ సభలలో పూర్తివివరాలు చర్చించుటకవకాశం కల్గుతుంది. కాన జనవరి 5 వ తేదీలోగానే పిటిషన్లు పంపి చలసినదిగా ప్రార్థన.

మదరాసు రాజధాని ఎక్సైజ్ సేవకుల సమావేశం

ఈ సంఘమువారి 14-వ మహాజనసభ 31, 31-12-44 శని, ఆదివారము మదరాసు ఫార్కు టౌను తంకశాల వీధి నెం. 86, మురుగేశశెట్టిగారి నివాస మందిరములో (కందస్వామి దేవస్థానమునకు సమీపమున) జరుగును. శ్రీ జనాబ్ బషీర్ అహ్మద్ సయ్యద్, ఎం. ఏ., బి. ఎల్. ఎం. ఎల్. ఏ, వారు మహాసభను తెరుచుటకు అమోదించిరి. శ్రీ ఎస్. రంగాచార్యులుగారు రిటైర్డు ఎక్సైజ్ యిన్‌స్పెక్టరువారు మహాసభకు అధ్యక్షులుగా నుండుటకు సమ్మతించిరి.

విద్యావిధానంలో నవ్యభావోదయము

డా॥ జయకర్‌గారి ప్రసంగం

మీరజ్, డిసెంబరు 25: 'విద్యావిధానంలో పూర్వయుగం ముగిసింది పూర్వం ప్రజలు బ్రిటిషుప్రభుత్వానికి తోడ్పడే విద్యనే అభ్యసించారు ఇప్పుడు అట్లా సాయంచేసేవారు ఎవరూ ఉండరు. మన దేశానికి మనమే యజమానులమనే ఉద్దేశముతో పరిపాలనా బాధ్యతను వహిస్తాము.' అని డా॥ ఎం. ఆర్. జయకరు స్థానిక వెల్లింగ్డన్ కాలేజి రజతోత్సవసందర్భంలో ప్రసంగిస్తూ అన్నాడు.

ఒకదేశం, ఒకజాతి, ఒకకార్యక్రమం అన్నదిదాంతం మూలబడుతోందనీ, సర్వజనసహకారం ప్రధానాన్నానికి వస్తోందనీ, ఈమార్పులకు ఒక కొత్తతరం ఏర్పడుతుందనీ డా॥ జయకర్ అన్నాడు. సత్యప్రియత్వాన్ని వాంఛించే శాస్త్రజ్ఞులు ఆసరా అవుతుందనీ డా॥ జయకర్ అన్నాడు. సామాన్యప్రజల ప్రాధాన్యాన్ని గాంధిజీకూడా గుర్తించాడనీ, కస్తూరిబా జాతీయవిద్యావిధానంలో ఆయన తయారుచేసిన నక్షాలవల్ల ఈసంగతి స్పష్టపడుతోందనీ జయకర్ అన్నాడు.

సమష్టిక్షేమానికొరకు విద్యార్థులందరూ విచక్షణా, నియమవర్తనా కలిగి నడవాలనీ, అన్నికులాలవారూ, మతాలవారూ అన్యోన్యంగా ఉండి మతిసామ్యాకూ సద్భావానికీ దోహదం చెయ్యాలనీ డా॥ జయకర్ అన్నాడు. (యు ప్రె)

దేవాలయ ప్రవేశము

నెల్లూరు సంఘటన

శ్రీ వేముల కూర్మయ్యగారి పిట్లువ్రాయుచున్నారు:

నిన్నటి (26 వ తేదీ) ఆంధ్రపత్రికలో 80 మంది హరిజనులు శ్రీ రంగనాయకస్వామి ఆలయములో ప్రవేశించుటకు ప్రయత్నించుటయు, ఆలయ అధికారులు వారి నందరిని నెట్టివేసి, సింహద్వారమును మూసివేసినటు ప్రకటింపబడినది

హరిజనులు తాము హిందువులనుటకల్లను, హిందూదేవాలయముల ప్రవేశహక్కు సంపాదించుకొని తక్కిన హిందువులతోపాటు సమాన సాంఘిక హక్కులు సంపాదించుకొనుటకు తీవ్రప్రయత్నములు చేయవలసియున్నది. నెల్లూరులోని హరిజనులు దేవదర్శనము చేయ నుద్దేశించి దేవరములో ప్రవేశించి నప్పుడు శివాలయాధికారులు వారిని నెట్టివేసి సింహద్వారమును మూసివేయుట అన్యాయము. హిందూమహాశయులు వారి భార్యలను గ్రహించి వెంటనే శ్రీ రంగనాయకదేవాలయ ప్రవేశము హరిజనులకు గలుగజేసి ఆంధ్రదేశమునకు కీర్తి తేవలెను. హరిజనులు ఆలయప్రవేశము చేయవలసిన తక్కిన హిందువులు గాని మరెవరు గాని వారి నడ్డుపెట్టరు.

హరిజన సేవాసంఘములు తీవ్రకృషిచేసి నెల్లూరు శ్రీ రంగనాయకస్వామి ఆలయములో వెంటనే హరిజనులకు ప్రవేశహక్కును గలుగజేయగోరుచున్నాను. అధికారులు యిష్టపడకపోయిన ఆ తాలూకానుండి తుచుగా ఆ దేవాలయమునకు పూజామిత్తం ఇవ్వకుండా హిందువుల ఓట్లను యీ విషయములో తీసుకొని వర్ణించవలసియున్నది.

విశాఖపట్నం ఫుడ్ కలెక్టరుగారి సభ

శ్రీకాకుళం, డిసెంబరు 23: 22 వ తేదీ శ్రీకాకుళంలోని రేమనింగాఫీసులో శ్రీకాకుళం తాలూకా భూకామందులు రైతులు మధ్య శ్రీ జి. భీమశంకరంపంతులుగారు జిల్లా ఫుడ్ సప్లయి ఆఫీసరుగారి అధ్యక్షతను సమావేశమై యిటీవల ధాన్యనిర్బంధ విధాన ప్రకటనగూర్చి కష్ట నష్టములను సంప్రతించిరి. రైతులు 80 తులాల ధాన్యం అనగా కొట్లకు 1 శేరు చాలదని, ఇండియా ప్రభుత్వమునకు రైతులు విన్నవించుకొన నిశ్చయించుకొనిరి. భూకామందులు గ్రామాలకుండి తమ కొట్లకు ధాన్యమును రైతులు పప్పు చెప్పుటకు ఘట్టిగా యిచ్చమనిరి. రైతు భూకామందులలో యెవరికో ఒకరికి పెట్టుటకు యివ్వబడునని.

శ్రీకాకుళం రేమనింగ్ యిన్‌స్పెక్టరు సయ్యద్ ఘుర్దీక్ సాహెబుగారిని మొన్న రాత్రిపూట డ్యూటీకై వెళ్లగా కలక్టరు బంగళాదగ్గిని యెవ్వరో కొట్టిరి. దర్యాప్తు జరుగుచున్నది.

కర్నూలుజిల్లా కంభం తాలూకా అర్థవీడు గ్రామములో మొగవాళ్లు నూటికి 90 మంది సైన్యములోకి వెళ్లారు. ఆ గ్రామానికి రోడ్లు వేయడాన్ని గురించి బావులు తవ్వించడాన్నిగురించి యింకా యితర సౌకర్యాలు కలిగించడానికిన్ని ప్రయత్నాలు జరుగుతున్నట్లు కర్నూలు జిల్లా కలెక్టరుగారు కర్నూలు యుద్ధ కమిటీ సమావేశములో చెప్పారు.

మరమగ్గాలు కావాలి

తిరుపతి శంకర మిల్సు ఆరంభోత్సవము

తిరుపతి, డిసెంబరు 24: "యుద్ధానంతరము వస్త్ర పరిశ్రమ ప్రభుత్వ ప్రణాళికలో చాలా ప్రాముఖ్యస్థానము వహిస్తుంది" అని దివాను బహదూరు సి. రత్నసభాపతిమొదలియారుగారు తిరుపతిలో శంకరు వీవింగు మిల్లు ఆరంభోత్సవము చేస్తూ చెప్పినారు. శ్రీ మొదలియారుగారు కోయంబత్తూరు వాస్తవ్యులు. వస్త్రపరిశ్రమకూ వారికీ ఎంతో సంబంధం ఉంది గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారి టెక్స్‌టైలు బోర్డులో వారు సభ్యులు. మిల్లు ప్రారంభోత్సవానికి చిత్తూరు జిల్లాబోర్డు ప్రెసిడెంటు రావుబహదూరు వి. రఘునాథరెడ్డిగారు అధ్యక్షత వహించినారు.

శ్రీ మొదలియారుగారు ఇంకా ఈ విషయముగా ప్రసంగించినారు. "ఈ నాడు మిల్లులు అన్నీ రాత్రింబవళ్లూ పనిచేసి తయారు చేయగలిగినంతనూలును తయారు చేస్తున్నవి. అయినప్పటికిన్నీ నూలు చాలకుండాఉంది. నూటికి 80 పాళ్లు యుద్ధమువల్ల ప్రభుత్వం వారికి పోతూంది. ప్రస్తుతపు ఎగుమతి దిగుమతుల లోటువల్లనన్నూ ఈ స్థితి ఏర్పడ్డది. ఈ సందర్భములో మన రాష్ట్రములు కావలసిన దానికన్నా ఎక్కువ నూలును తయారు చేస్తున్నవి. బొంబాయి రాష్ట్రములో 10000 మరమగ్గాలు పనిచేస్తున్నవి. మన రాష్ట్రములో ఈనాడు 500 మరమగ్గాలు అయినాలేవు. కాబట్టి మరమగ్గాలకు మనరాష్ట్రములో ఎంతో అవకాశముంది. ప్రభుత్వమూడా సహాయము చేస్తుంది.

గ్లూకోస్ డబ్బా 7 అణాలకు బరువులు ఒక రూపాయికి అమ్మినందుకు కర్నూలు వర్తకుడు గులాం మహమ్మదుకు కర్నూలు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు శ్రీ ఈ. నాగేశంగారు రు 500 లు జుల్మానా వేశారు.

కర్నూలు బోర్డు ఆఫీసులో మేనేజరుగా పనిచేసే ఫింటన్ పుచ్చుకొన్న జి. యల్. కృష్ణస్వామిగారు 68 వ ఏట కిందటివారం స్వర్గస్థులయినారు. వీరి కుమార్తె వెంకటసుబ్బమ్మగారు రాకీన, వీరన్నూ యింకా యిద్దరు కుమారులు ముగ్గురు కొమార్తెలూ ఉన్నారు.

హిందూస్థానీ ప్రచారసభ

రెండు లిపులు - ఒకభాష

మహాత్ముని వివరణ

అలహాబాదు, డిసెంబరు 25: హిందీ సాహిత్యసభ్య ప్రముఖుడు శ్రీ మహాత్ ఆరంజ్ కౌశల్ గారు హిందూస్థానీ ప్రచారసభనిమిత్తం గాంధీగారిని కొన్ని ప్రశ్నలడిగారు. గాంధీగారు చెప్పిన జవాబులవల్ల భాషా విషయమై ఆయన అభిప్రాయాలు తెలుస్తున్నవి. గాంధీగారు ఇలా తెలియజేశారు.

హిందూస్థానీ ప్రచారసమితి సభ్యులు రాష్ట్రభాష లిపులు (ఉర్దూ, దేవనాగరి) రెండూ నేర్చుకోవలసిందే. ఈసభ ఉద్దేశం నియమాలలో విస్పష్టంగా ఉంది భారతదేశంలో అందరూ రెండు లిపులూ నేర్చుకొని హిందువులకి మహమ్మదీయులకి అర్థమయే భాష మాట్లాడాలని నాఅభిలాష.

రాష్ట్రభాషకు హిందీ, ఉర్దూ గంగాయమునల వంటివి. హిందూస్థాని సరస్వతి. ఇంకా ఈ సరస్వతి దర్శనంకాలేదు కాని శీఘ్రమే కనబడుచాలని సభవారి ఉద్దేశం.

హిందూస్థానీ ప్రచారసభ దేశమంతటా ప్రవర్తిస్తుంది. రాష్ట్రాలలోఉన్న మార్పులనుబట్టి పద్ధతి మారవచ్చు.

దక్షిణాదిని, హిందీప్రజలభాషగాలేని ఇతర రాష్ట్రాలలోను హిందూస్థానీ ప్రచారసభవారు రాష్ట్రభాషా ప్రచారసభవారు కలిసిపనిచేస్తే ఈ కొత్త లక్షణంవల్ల ఎట్టి ఆటంకమూ కలుగదు.

సఫ్రూ ఢిల్లీప్రయాణం

అలహాబాదు, డిసెంబరు 26: ఢిల్లీలో యీనెల 29, 30, 31 తేదీలలో జరుగనున్న సంఘం సమావేశమౌతుంది. అధ్యక్షుడుగా సభా కార్యక్రమం నడపటానికి సర్ తేజ బహదూర్ సప్రూగారు రేపు మధ్యాహ్నం బయలుదేరి ఢిల్లీ వెళ్ళెదరు.

సప్రూకృషికి సాయం

అలహాబాదు, డిసెంబర్ 26: హిందూమహాసభ జరిగింతర్వాత యెక్కడ యెప్పుడు కలిసికొనే విలుండేది తెలుపుతామని సావర్కరుగారు శ్యామ ప్రసాద ముఖర్జీగారు సప్రూగారికి తెలిపారు. అల్లామామ ఫ్రికీగారు సప్రూగారి ఉద్యమంకల మేలు కలుగుతుందని వ్రాశారు. హిందూ ముస్లిమ్, సత్యత కుదర్చుటానికి వఫ్రికీగారితో కలవమన్నారు. ఇంకా చాలా ఉత్తరాలు వచ్చినవి. ఇవన్నీ ఢిల్లీలో సంఘసభ్యులకి తెలుపుతానని సప్రూగారు ప్రకటించారు.

సెంట్రల్ గవర్నమెంటువారి అనుమతిపొందినది

అమ్మకమునకు జారీచేయబడిన షేర్లు - 5 లక్షలు. షేరు 1-కి రు 25/-ల చొ॥న 20,000 సాధారణ షేర్లుగా జారీచేయబడినవి. దరఖాస్తుతో షేరు 1-కి రు 3/-ల వంతున యున్నూ, అలాటుమెంటు పిదప షేరు 1-కి రు 2/-ల వంతునయున్నూ చెల్లించవలెను. మిగతా సొమ్ము కాలుగువఫాలుగా దఫాకు రు 5/-ల వంతున కోరినపుడు చెల్లించవలెను.

డార్జిలింగ్ బ్యాంకు లిమిటెడ్.

(స్థాపితము: 1931)

హెడ్డాఫీసు: భవానిపూర్, కలకత్తా.

పూర్తివివరములకు హెడ్డాఫీసుకుగాని మా బ్రాంచీలలో దేనికైనగాని వ్రాయగోరిదము.

కలకత్తా	బెంగాల్	జంషెడ్‌పూరు	అస్సాం
దల్‌హౌసీ స్క్వేర్	గోపాల్ గంజ్	జగ్ సలాయ్	గౌహతి
సీల్దా	జల్‌పాయిగురి	షక్చి	షిల్లాంగ్
బుర్రాబజార్	దార్జిలింగ్	చరాలి (డరాంగ్)	
బల్లిగంజ్	బంకూరా	కర్టాసగిర్	సిల్‌హెట్
శ్యాం బజార్	మిర్జాపూర్		
బోహాలా	అసన్‌సోల్	ఒరిస్సా	యు. పి.
హౌరా		పూరి	బెనారెస్
బెంగాల్	బీహార్	కటక్-మంగల్‌బాగ్	జాన్‌పూర్
	పాట్నా	కటక్-చౌదురి బజార్	
దక్కా (నవాబ్‌పూర్)	భగల్పూర్	బరహంపురంగంజాం	సి. పి.
నారాయణ గంజ్	రాంచి		
నిచెయి గంజ్	పురులియా	సంబల్‌పూర్	
మీర్కాదీం(దక్కా)	జారియా		నాగపూర్
ఇచ్చాపుర (దక్కా)	ధన్‌బాద్	పర్దారోడ్	
ఫరీద్‌పూర్	హజారిబాగ్	అంగుల్	

Tele. "Rainbow", Cal. Phone P. K. 2691.

తెరవబడు క్రొత్త బ్రాంచీలు: గయా, అలహాబాద్, ఆగ్రా, కాన్పూరు, సమూల్‌కోట్, లక్నో, ఢిల్లీ, బొంబాయి.

బి. ముఖర్జీ, మేనేజింగు డైరెక్టర్.

(భారతదేశ రక్షణ 94-ఏ నిబంధన ప్రకారము, యీకడ షేర్లు జారీ యయుటకు సెంట్రల్ గవర్నమెంటువారి అనుమతిపొందవలసినది. అనుమతి నిచ్చుటలో, ఏ స్కీములయొక్క ఆర్థిక సౌష్టవమును గురించి గాని, యిచ్చిన స్టేటుమెంటులయొక్కయు, వెల్లడించిన అభిప్రాయములయొక్కయు యథార్థతను గురించి గాని, యిందుకు గవర్నమెంటువారు యెట్టి బాధ్యతయు వహించుట లేదని స్పష్టముగా తెలిసికొనవలెను.)

శాస్త్రీయమైన ఔషధములు.

శాస్త్రీయముగ తయారుకాబడిన ఔషధములు ఎట్టివ్యాధినైనను నివారణచేయగలవు. అట్టిశాస్త్రీయ ఔషధములను మీనుల శ్రద్ధతో తయారుచేయుచు ఆంధ్రుల ఆదరాభిమానముల బడయుచున్న సంస్థ

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము, చింతలూరు.

ఆలమూరుపోస్టు, తూర్పు గోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 37 బ్రాంచీలు గలవు. కేటలాగు ఉచితము.

వేనకువేలమంది బ్రతికి బైటపడ్డారు!

మీరుమాత్రం యెందుకు కాగూడదు?

దగ్గు, ఉబ్బసము, క్షయ, కీళ్లవాతంతో బాధపడిన వేనకువేలమంది రోగులు మా అద్భుతమైన టానిక్ సేవనంలో వాడి మృత్యుముఖమునుండి తప్పించుకొనియున్నారు. కరిం కురంగు లేహ్యం (Black Monkey Extract) పునర్యౌవన దాయకమగు గుణములకు ప్రసిద్ధిగాంచిన నల్లకోతియొక్క ముఖ్యాగ్రంథులు, ముఖ్యావయవములనుండి శాస్త్రీయముగా తయారుచేయబడినది. అలసత్వము కాకమునుపే, వ్యాధి ముంచువచ్చి రోగిని నిరాశస్థితికి తీసికొని రాకమునుపే, యీ టానిక్ వాడి తమ్ము తాము కాపాడుకొనుడు.

కే.పి. కునాల కరూప్ బరీదు పౌ॥ 1-కి రు5/-లు ప్యాకింగ్ పోస్టేజీవేరు. వి. పి. ఆర్డర్లు వెంటనే గమనింపబడును. కాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

వైద్యధారియర్.

Bharatha Vaidya Sala, (Regd.)

CHALAKUDY A. O. & P. O. COCHIN STATE.



నెరసిన వెంట్రుకలు

పోగొట్టుకొనుడు

"నివలైన్ హైరాయిలు" (రిజిస్టర్డు)

వెంట్రుకలు యింతనెరసినవే, అటూలాగ్రంగా వల్లగా నిగనిగలాడునట్లు చేయును. ఇది 10 సంవత్సరములకు పైగా డాక్టర్లచే వాడబడి విఫలీకరింపబడినది. రంగువేయడం మాని పెట్టండి. నటినుండే బహుకైన వాడకం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాలు కొంటే పోస్టేగా ఉచితం.

ఏజంట్లు:—అప్పా అండ్ కో,

286, చైనాబజారురోడ్డు, మద్రాసు.

స్టాకిస్టులు:—సి. జె. సేత్, 2, బందరు

కుష్ఠు, బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, నవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డిఅండ్ కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

అంతటా నిపుణులైన ధర్జీవారి చేతను, యువతీ మణుల చేతను, ఏరి కోర బడుచున్నవి.

ఈ మార్కు చూచి కొనండి.

వీటిని తయారు చేయువారు:
ది ఖిటాన్ మెకన్టైల్ స్పిన్నింగ్ & వీవింగ్ కంపెనీ, లిమిటెడ్, కైకుల్లా, బొంబాయి. 8

KM. 47.

హిందులా చిత్తుచట్టం

పరిశీలింప అఖిలభారత విద్వత్పరిషత్తు సమావేశం

మద్రాసు, డిసెంబరు 27: ప్రాచీన హిందూ కోడును ధర్మశాస్త్రదృష్టితో పరిశీలించుటకై అఖిలభారతీ విద్వత్పరిషత్తు నిన్న ఉదయము 9 గంటలకు పౌండర్యమహలులో సమావేశమయ్యెను. రావు బహదూరు వేదాంతం సత్యనారాయణశాస్త్రిగారు స్వాగతోపన్యాసం మొదలగా కాశీ పండితులు వేదకళాశాలాధ్యక్షులు, సర్వతంత్ర స్వతంత్ర బిరుదాంకితులును అయిన శ్రీ పాలూరి రాజేశ్వరశాస్త్రిగారి నధ్యక్షతన సమావేశమైనదని కోరి బాలసుబ్రహ్మణ్యయ్యగారు ప్రతిపాదన బలపరుపగా రాజేశ్వరశాస్త్రిగారధ్యక్షత వహించిరి. అధ్యక్షుల వందనంచుచు సభా విజయము కోరుచు వివిధ పీఠాధిపతులు యొక్క శుభాశీస్సులు చదువబడె. విద్యారత్న ప్రతిభధులు మాట్లాడిరి.

ఆంగ్లములో పువ్వరి పేర ప్రతిష్ఠులైన జటూరల్లభుల పురుషోత్తము యం. ఏ గారును, త్రిలింగ విద్యాపీఠ ప్రతిష్ఠులైన పద్దులపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రి, తాడేపల్లి సాంబమూర్తిశాస్త్రిగార్లును సంస్కృతములో నుపన్యసించిరి.

శ్రీ రాళ్లబండి సీతారామశాస్త్రిగారు ఆంధ్రదేశ వర్ణాశ్రమ స్వరాజ్య సంఘపక్షమున అభినందన పత్రమును చదువగా పిమ్మట అధ్యక్షులు ప్రస్తుత ధర్మప్లవ పరిస్థితిలో ధర్మము రక్షింపవలసిన యావశ్యకతను నిరూపించి సభను నేటి ఉదయమునకు వాయిదా వేసిరి.

నెలవులో ఉన్న సిపాయికి ప్రమాదం

కడప, డిశంబరు 25: జమాల్ ఖాన్ అను నతడు మిలిటరీ చర్యీసులోఉండి సెలవుపై ఇచ్చట వచ్చియుండెను. నిన్న సాయంకాలము మొహరంపండగ సందర్భముగా రెండు పార్టీలవారికి తగాదాలు జరిగినందున జమాల్ ఖాన్ అను నతనిని నానాసాహెబ్ అను నతడు కత్తితో పొడిచెనని యు అతను కనబడలేదని యు గాయపడిన జమాల్ ఖానును కడప గవర్నమెంటు ఆస్పత్రిలో చేర్చియున్నారు అతని మరణవాఙ్మూలము కడప సబ్ మేజస్ట్రేటు గారు రికార్డుచేసి ఉన్నారు. కొంచెము ఆరోగ్యము అభివృద్ధిగా ఉన్నది.

హిందూ మహాసభ పూర్తి అయింది

హిందూస్థాన స్వతంత్ర రాష్ట్రవ్యవస్థ ఆమోదించారు

విలాసపూర్, డిసెంబరు 26: అఖిల భారత హిందూమహాసభ ఈ మధ్యాహ్నం మళ్లీ సమావేశమైంది. డాక్టర్ శ్యామప్రసాద ముఖర్జీగారు అధ్యక్షులుగా సభా కార్యక్రమం నిర్వహించారు.

దేవనాగరి లిపిలో భాషాప్రచారం చేయుటానికి హిందీకి వ్యతిరేకంగా ప్రవర్తించే సంస్థల కార్యక్రమం ఆరికట్టుటకు ఒక ఉపసంఘం నియమించవలసిందని కార్య సంఘాన్ని కోరుతూ ఆలిండియా రేడియో లోను, బి. బి. సిలోను ఉర్దూ వాడుతున్నందున ప్రభుత్వాన్ని గర్హిస్తూ తీర్మానించారు.

వీర్ సైజాము కిచ్చే ప్రయత్నం ఏదజరిగినా మహాభారత ప్రతిఘటిస్తుందని ఒక తీర్మానం ఆమోదించారు.

ఇప్పటికే ద్రవిడనాడు హిందువుల అభిప్రాయాన్ని ప్రతిబింబించుటలేదు కనుక హిందూలా చిత్తుచట్టం తో దరపాటు శాసనమని ప్రతిఘటిస్తూ తీర్మానించారు.

సత్నామీలు హిందువులేనని ఇస్లాం మతానుచరులు కారని మరో తీర్మానం ఆమోదించారు.

స్వతంత్ర హిందూస్థాన రాజ్యాంగమును, పౌరస్వత్వ శాసనమును ఆమోదిస్తూ తీర్మానించారు.

తర్వాతి తీర్మానంలో భారతదేశానికి ఆర్థిక ప్రణాళికను నిర్వచించారు. కీలక పరిశ్రమలు ప్రభుత్వపు ఆస్తిగా ఉండాలని లేదా ప్రభుత్వపు అదుపులో ఉండాలని దేశపారిశ్రమలకి సంరక్షణ ఉండాలని తీర్మానంలో ప్రస్తావించారు.

మరణదండనకు గురియైన రాజకీయ ఖైదీలను ముఖ్యంగా చిమూర్ అస్టీకేసులో ఉరిశిక్ష విధించినవారిని వైస్రాయి కనికరించవలెనేది ఒక తీర్మానం.

ప్రిమిల్ ప్రైజెస్ ఎక్టును రద్దుచేయవలెనేది మరొకటి.

హిందువుల దృష్టాంతసారం హిందూస్థాన ఇతిహాస రచనకు సాంఘిక చరిత్ర లేఖకులసంఘ మొకటి నియమించవలెనియు తీర్మానించారు

ఈ సమావేశం జయప్రదంగా జరిపినందుకు శ్యామప్రసాద ముఖర్జీగారు అందరినీ అభినందిస్తూ సభను ముగించారు ముఖ్యంగా వీరసావర్కరుగారికి ధన్యవాదాలు చెప్పారు.

హిందూమహాసభ తలపెట్టిన కార్యక్రమం ఏ సంస్థవారైనా ఆచరించవచ్చును. హిందూ మహాసభ మతసంఘ మనేవారికి యీ తీర్మానాలే సమాధానం. పేం చేసిన నక్షాకి, చెప్పిన కార్యక్రమానికి ఒక మరకు వుంది. అది చాలా ముఖ్యమైన మరకు. సూర్యభూమి సంపూర్ణ విమోచన సిద్ధిస్తుందనేనే హిందువులని కొంత త్యాగానికి సిద్ధకమ్మన్నాము.

వెంటనే జయం లేదని హిందువులు నిర్వీర్యపోకూడదు. పోగా పోగా జయం తప్పదు అని ముఖర్జీగారు హిందువులని ఉద్బోధించారు.

అస్సాంకు ముస్లిముల బదిలీ

విలాసపుర, డిశంబరు 25: నేటిదినం హిందుమహాసభ సమావేశములో బెంగాలు తూర్పు జిల్లాలలోఉన్న ముస్లిముజనాన్ని అస్సాంలోకిబదిలీచేసి అస్సాంరాష్ట్రంలో ముస్లింజనాభా హెచ్చుగా ఉండేట్లు ప్రయత్నిస్తున్న విషయమై ఒకతీర్మానం సభవారు ఆమోదించారు.

దేశరక్షణ శాసనం పేరుచెప్పి సత్యాగ్రహ ప్రకరణ 14 అధ్యాయం నిషేధించటం దోషమనీ పాకిస్థాను ఎలా ఉండేది ఇపుడే తెలుస్తోందని ఈ నిషేధాజ్ఞ తొలగించటానికి హిందూ మంత్రులు శాసనసభ్యులు వెంటనే ప్రయత్నించాలని మరో తీర్మానం చేశారు. ఈ విషయంలో బ్రిటిషు ప్రభుత్వానికి పెద్దపూచీ ఉందని మత విషయాలల్లో బానీయరాదని మంచి పోకముందే గవర్నరు వైస్రాయి దీన్ని రద్దుచేయాలనికూడా తీర్మానంలో ఉంది. అవసరమైతే ప్రవర్తించటానికి కార్యసంఘానికి అధికారం ఇచ్చారు.

జనాభా లెక్కలు

1941 జనాభా లెక్కల్లో కొన్ని ప్రాంతాలు ఏజన్సీ ప్రాంతాలని, కొన్ని కొండజాతుల ప్రాంతాలని భేదం చేసినందున హిందువుల సంఖ్య కోటి 75 లక్షలు తగ్గింది. మూడు ముడు రాజకీయ పరిష్కారం ఇందువల్ల క్లిష్టసూత్రమైనదని తీర్మానించారు.

చివరి తీర్మానం విశాలాలనుంచివచ్చిన క్రైస్తవ ప్రచారకులు ముఖ్యంగా మాలాబారు జిల్లాలో మతంమార్చి చేస్తున్న పనులు ప్రస్తావిస్తూ ఈమతం మార్పులు పెద్దగా జరిగినందున రాజకీయ ప్రశ్నలు మరీ క్లిష్టం కాగలవని తీర్మానిస్తూ ఒక ప్రచారకులు హెచ్చరికలు కట్టడిచేసి మళ్ళీ హిందూ మతంపుచ్చుకొనేవారికి పోత్సాహకల్పించాలని ఈ సందర్భంలో కార్యవర్గం తగిట్లు ప్రవర్తించాలనీ తీర్మానించారు.

మానవుల ఏకత్వాన్నే చర్చిబోధిస్తోంది

ప్రజాస్వామ్య లక్షణవివరణ

పోప్ క్రిస్టమస్ సందేశం

రోమ్, డిసెంబరు 24: క్రైస్తవ మత గురువరు పోపు క్రిస్టమస్ బ్రాడ్‌కాస్టులో ఈ కిది భగుగా చెప్పెను: ప్రపంచ ఘోర సంగ్రామమునందు తగులుకొనియుండ ప్రభుత్వతాలూకు మనుష్యులు పలికిలోను, చర్చలలోను, వాదవాదములలోను ప్రాధ్యపుపుచ్చుచున్నారు. వీరు సృష్టించుచున్న సమస్యలు యిదివరకెన్నడో పరిష్కారమై యుండవలసినవి.

మితవాద దృక్పథముకల ప్రజాప్రభుత్వముల నేర్పరుచుట చర్చనిర్ధాంతమునకు విరుద్ధము కాదు. ప్రభుత్వాధికారమితికి సంబంధించిన కాథలిక్ సిద్ధాంతమునకు భగము కలిగి పాయెనని మిగతా దృక్పథముకల ప్రభుత్వములు అంగీకారయోగ్యములే: వివిధరకముల ప్రభుత్వములలో దేని కూడ చర్చ నిరాకరిపకు మానవుడు గౌరవము కు, మర్యాదకు అర్హుడనిమాత్రము చర్చ బోధించుచున్నది. మానవుల ఏకత్వమును చర్చ బోధించుచున్నది.

ప్రజాప్రతినిధిప్రభుత్వం

ప్రయోజనకారియగు ప్రజాప్రతినిధి ప్రభుత్వ నేర్పరుచు సమస్యపై మనము దృష్టి కేంద్రీకరించవలసియున్నది కేవలము ప్రభుత్వముయొక్క బాహ్యస్వరూపము పైమాత్రమే మనము దృష్టి నిలుపరాదు ప్రజాప్రతినిధిప్రభుత్వములలో రాజకీయములు, రిపబ్లిక్కులు మున్నగు అనేకరకములుండవచ్చునని మనము అంగీకరించినయెడల మన ఈ రెండుప్రశ్నలు పేరికొనదగును. అని యేవన, ఒకానొక ప్రజారాజ్యములో జీవించు ప్రజలు గణగణము లెట్టివిగా నుండవలెను? ఒక ప్రజారాజ్యములో రాజ్యాధికారము వహించువారి గుణగణము లెట్టివి గా నుండవలెను?

పౌరులహక్కులు

తమపై మోపబడినవిధి నుపేక్షయు, తాము చేయవలసియున్న త్యాగములను గూర్చియు అభిప్రాయము వెలిబుచ్చు హక్కు ప్రజారాజ్యములలో నివసించు పౌరులకు కలదు. ఒకానొక ప్రజాస్వామ్యరాజ్యము మంచిదా, అందరికి ప్రయోజనకరమైనదా యనునవయమును నిర్ణయించుట కిదియే ఆధారము. పౌరులందరును సమానముగా జీవించవలెనని ప్రస్తుతకాలపు ప్రభుత్వములు కోరుచుండుటచే, ఇట్టి ప్రజాస్వామ్య రాజ్యము సహేతుకమైనదిగా కన్పించుచున్నది. ఇంతకంటె ఉత్తమమైన ప్రజాస్వామ్య ప్రభుత్వమును కోనవచ్చును ఈ పదముయొక్క అర్థము మారిపోవుచున్నది. అనగా ప్రతివాడును తన స్వకీయాభిప్రాయములను వెల్లడించుటకును, అందరి క్షేమమునకై తనమాట చెల్లుబడియగుటను చూచుటకును అవకాశమొసగు విధానము నేర్పరుపవలెనని కోరినట్లగును. ఇట్టి విధానములో ప్రజాబాహుళ్యమునకు విశేషమగు ప్రాబల్యముండుటచే, వారు నిజమైన ప్రజలలో ఉత్తమోత్తములకువారిపై నిరంకుశాధికారము నెరపుదురు. సంఘం మొత్తం క్షేమమునకు చాలకొలదులకు తీరనిభంగము వాటిల్లును. దీనినుండి తీయదగిన మరియొక సారాంశమేమనగా: పై నిర్వచనము ననుసరించు ప్రజాబాహుళ్యము నిజమైన ప్రజారాజ్యాధికారములగు స్వేచ్ఛ, సమానత్వమునకును బద్ధశత్రువు గౌరవము, మర్యాదగల ఒకసంఘములో ఒకపౌరుడు తన వ్యక్తిత్వమునకు యెంత విలువకలదో బాగుగా గ్రహించుచున్నాడు. తనవిధులను, హక్కులను బాగుగా గ్రహించుచున్నాడు. తనకు సంపూర్ణమగు స్వేచ్ఛయుండుటచే, ఇతరుల స్వేచ్ఛ నపహరింపక ప్రతిమనుగౌరవింపవలెనను భావమాతనికి కలుగుచున్నది

బ్రిటిష్ సైన్యానికి 20 కొత్తదళాలు

లండను, డిసెంబరు 24: జర్మనులకు కొత్త విక్రమమూచి ప్రభుత్వం తలపెట్టిన మొదటి పని ఏమంటే, 250 వేల మంది సైనికులుగా రణరంగం పోవాలని ఆజ్ఞాపించింది. యుద్ధం తుదమట్టుతోందనే ఆశలింక టుస్సన ఎగిసినట్లే

అమెరికా సైన్యాధికారులతో సంప్రదించి ఇలా ఉత్తర్వు చేశారట. అమెరికా ప్రథమ సైన్యాన్ని దూరి కీడ్ మార్షల్ మాంట్‌గామరి తనకీతో చిన సంగతులు నేరుగా యుద్ధరంగమితికే తెలిపాడట దాని ఫలితంగానే ప్రభుత్వం ఇలా నిర్ణయించి ఉంటుంది. యుద్ధం మొదలైన తర్వాత క్రిస్మస్ పండగలు వెళ్లినవి. ఇది ఆరోది.

వైస్రాయిలో చేరే ఈ కొత్తదళాలవల్ల ఇప్పటి పద్ధతిలో 20 దళాలు కొత్తవి ఏర్పడును. అవసరమైన కర్మాగారాల పనివారలలోంచి ఈ బలం యెక్కువగా వస్తుంది. వీరిని జోరుగా తర్ఫీదుకు చేసి ఉంచుతారు.

గాంధిజీ 'నక్షా'

అగర్వాలాగారి వ్యాఖ్య

వర్ధా, డిసెంబరు 27: "ఆర్థికాభివృద్ధికి నేను తయారుచేసిన ప్రణాళిక గాంధిగారి భావాలకు అనుగుణంగా ఉంది. మిగిలిన ప్రణాళికలకంటె ఇది భిన్నం. ఎందకంటే ఈ ప్రణాళిక అనుసరించిన అర్థశాస్త్ర సూత్రాలు వేరు అలాగే జీవిత స్థాయినికూడా భిన్నంగానే చూపించిం"దని ఆచార్య శ్రీ అగర్వాలాగారు తమ పథకంలో ఉన్న విశేషాలు వివరిస్తూ ప్రీప్రెస్ జర్నల్ విలేఖరితో ఇలా చెప్పారు

జాతీయస్వరం రుద్ధమైన సమయములో ఆర్థికాభివృద్ధికి 15 ఏళ్ల నక్షా వేసి బొంబాయి ప్రణేతలు గొప్పగా ఉపకారం చేశారు. వారి నిజాయితీని శంకించేదేలేదు గాని వారి పద్ధతిలో లోపాలున్నవని గ్రహించాలి. పాశ్చాత్య ధోరణిలో ధనస్వామిత్వం పురస్కరించుకొని వారు రచించారు. మన ఆర్థిక ప్రణాళికకు విశేషంగా ఉన్న సాంఘిక సంస్కార ఆధారాలను వారు గమనించలేదు. నా ప్రయుక్తి ఈ దేశంలోనే పాదుకొని ఉంది. ఇది స్వదేశీ ప్రణాళిక అని నావాదన.

గ్రామపంచాయతీ మన రక్షిత-పరిశ్రమ జీవనం, ధర్మబుద్ధి, కుటీరపరిశ్రమలు- ఇవే నా ప్రణాళికకు ఆధారం. అన్నిట్లోను, వ్యవసాయం, పరిశ్రమలు, వ్యాపారం, వాణిజ్యం, ధనం, పరిపాలన అన్నిట్లోను ఒకచోట కేంద్రమంటూ కాక, ఎక్కడికక్కడికే ఏర్పరచాను. నానాదేశాల్లోను ఉన్న ధనవాద, ఫాసిస్టు, సమాజవాద ప్రణాళికలన్నీ బాగా మథించి నేను తేల్చిందేమంటే శాంతి సంపద సుఖం కావాలంటే ఎక్కడికక్కడే వీలైనంత వరకు అన్నీ సమకూర్చుకొని సరిపెట్టుకోవాలి. ఎక్కడికక్కడగానే స్వయంస్థ చేయాలి గాని ఒక్కచోటనే కేంద్రీకరించరాదు. ఇదే మార్గం ఇలాంటి వ్యవస్థ సంఘశాస్త్ర, జీవశాస్త్ర, మనఃశాస్త్ర, రాజ్యశాస్త్రాలను బట్టి చూస్తే అవశ్యకమనిపించుటమే కాక జాతిరక్షణకు, స్వేచ్ఛకు భద్రతకు కూడ అవశ్యకమని నా అభిప్రాయము.

నా ప్రణాళికలో కేవల స్వైరం లేదు. స్వేచ్ఛకు సర్వవ్యాపకంగా అదుపులేదు ఆర్థికంగా ఒకరి నొకరు సాధించుటకి ఇందులో అవకాశం లేదనవచ్చు. ప్రజల వినియోగానికి అవసరమయే పరిశ్రమలన్నీ వ్యాపకంగా ఉండును. కనుక ధనవంతుల చేతికి వీరుండదు. కీలక పరిశ్రమలు ప్రభుత్వమే పెట్టి నిర్వహిస్తుంది.

మదరాసు రేడియో

డిసెంబరు 29 శుక్రవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-30 యన్. ఆర్. పద్మం. మ॥ 1-0 రేడియో మహిళామండలి (తెలుగు) మ॥ 2-10; సా॥ 7-15 టి. పద్మనాభన్. మ॥ 3-0; సా॥ 4-30 యన్. భువనేశ్వరి. సా॥ 5-30 సి. హెచ్. వి. కామేశ్వరశర్మ (వీణ) రా॥ 8-0 తమిళయిసై సంగీతకచ్చేరి ప్రసారం.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 6-50 రసరంగిణి. 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 తిరువారూర్ నుబ్రహ్మణ్య దేశికర్. 6-0 యస్. కే. సుమతి. రా॥ 8-0 మదరాసులోపలె. రా 10-0 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, డిసెంబరు 27:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిద్దంగులు) క్రొత్తరకం పెషన్‌పట్టు డిలివరీ ఆఫీసువెం 64-0-0 64-4-0 వేరుసెనగ మూడె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1 కి చెక్కు రకం స్టాకులేదు. ఎక్సుపెల్లర్ పేల్చాక్కు తో సహా 170-0-0 పెంకాయ మూడె 38 పౌనుగల దబ్బా 1 కి స్టాకులేదు కొబ్బరికాయలు (ఏలోనరకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0 105-0-0: లమదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 11 వరకం స్టాకులేదు దక్కెర: కాన్పూరు 51-0-9 51-11 0.

బంగారు, వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు సరకు 1 కి (ఎల్లరకం) 51-8-0 పెట్టాలం గారు తులం 75 2-0. వీనువెండి తులము 100 కి (రెడి) 135-0-0 తులం వెండి 1 కి 1-6-0. పేల్చాక్కు, ప్రత్యేక.

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, డిసెంబరు 26:

న్యూయార్కు దూది: జనవరి 21.76 / 21.76 మార్చి 21.91/ 21.92 మే 21.85 / 21.85 జూలై 21.49 / 21.49 అక్టోబరు 20.56 / 20.56 డిసంబరు 20.45 / 20.50 జనవరి 20.39 / 20.39 మార్చి 20.34 / 20.36 మే 20.19 / 20.24.

మిడ్లింగ్ హజరు	22.28
మార్చి (గరిష్టధర)	21.97
(కనిష్టధర)	21.91

మార్చి వాయిదా ధరలు

నేపథ్యారంభం వెం	21.95
నేటి ముగింపు వెం	21.91

పశ్చిమరంగం

1 వ పేజీ తరువాయి

నిరిపూరకమున్నాడు. పశ్చిమ యూరపులోని మిత్రబలాల విధ్వంసనకై చేపిచే ఈ ప్రణాళిక. యుద్ధ పరిణామ సమయ మొచ్చునపుడు నడిబడ్డుగ ఆర్థిక మించాలని జర్మనుల లక్ష్యం. క్రొత్త జీవన పద్ధతిగనుంతా ఛిన్నాభిన్నమై పోయినట్లు మిలిటరీ వ్యాఖ్యాత తెలియజేస్తున్నాడు. బాస్టోన్ రకపోట పోరాటములకూడలి. ఇది ఇంకా జర్మనులకు ఉపయోగపడకుండలేదు.

ఈ విజృంభణలో హిట్లర్ బహుళాకూడు సైనికదళాలను ప్రయోగించి వుటాడని ఒకమిలిటరీ నిపుణుడు తెలియజేస్తున్నాడు మిత్రవిమానాలు అరికట్టడానికి జర్మన్ విమానాలుకూడా విరివిగా నేర్పాటుగా టున్నవి. కేవి వద్ద దబ్బతిన్న జర్మన్ టాంకులనే మరమ్మతుచేసి వాడేలు ఈ రంగంలో ఉపయోగిస్తున్నారు.

దక్షిణపార్శ్వంలో విజృంభిస్తున్న అమెరికన్ సేనలు కూడా మాస్టోన్‌ను సమీపిస్తున్నవి. పట్టణానికీ, అమెరికన్ సేనలకూ మధ్య దూరం 5 మైళ్లు మాత్రమే. జర్మనులు విధీరామంలేకుండా దాడులు సాగిస్తున్నారు. బాస్టోన్‌లోని అమెరికనులకు వాయువార్గాన సరఫరాలు అందజేశారు.

గ్రాండ్ మెస్నిల్‌కు తూర్పుగా, ప్లాన్ లాట్‌కు వైపు తిరిగి జర్మనుల కొత్త స్థానాలపై దాడులు జరుపుతున్న అమెరికనులు కొంతవరకు ముందుకుపోలిగారు. మాస్టోట్టణం తిగి మిత్రసేనల వశమైంది.

అర్ధచంద్రాకారం

ఉత్తరపార్శ్వంలో జర్మనుల వొత్తిడి ఎక్కువవుతున్నది. సెయింట్‌విత్ ప్రాంతంనుంచి అమెరికనులు తిరోగమించిన కారణంగా జర్మన్ శ్రేణి ప్రస్తుతం అర్ధచంద్రాకారంలో ఏర్పడివున్నది. తూర్పు పశ్చిమ దిశలకు ఇది 88 మైళ్లవరకు విస్తరించింది.

కొల్మార్‌కు ఉత్తరంగా వున్న మిత్రసేనలు రెన్నీర్ తిగి ప్రవేశించినవి.

హిందూలా సవరణచట్టము

గోరఖ్‌పూర్, డిశెంబరు 8:-

కల్యాణ్ పత్రిక సంపాదకులు శ్రీ హనుమాన్ ప్రసాద్ పోదర్ గారు వ్రాయుచున్నారు:—

హిందూలా సవరణచట్టము ఆమోదింపబడినచో హైందవ సంస్కారము నశించును. ఇది హిందువుల కాత్మ వినాశకరము. కనుక దేశమంతటను ఈ సవరణచట్టమును ప్రతిఘటించు సభల నేర్పాటుచేయవలెనని యు, మన మత సాంఘిక విషయములలో జోక్యము కలిగించుకొనవద్దనీ ఈ చేయదలచిన చట్టమును ఉపసంహరింపవలసినదనీ కోరుచు జనసామాన్యుగారికి తంతుల నివ్వవలసినదనియు హిందువులందరికిని విజ్ఞాపించుచున్నాను. ఇంకను, సవరణచట్టము ప్రజాబాహుళ్యమునకు తెలియుటకుగాను దేశభాషలలోకి తర్జుమా చేయవలసినదనియు ప్రజాభిప్రాయము తెలిసికొనుటకు వ్యవధి 8 నెలలు పొడిగింపవలసినదనియు మద్రాసు హిందూలా కమిటీకి తంతుల నివ్వవలసినదిగా కూడ హిందువులను కోరుచున్నాను.

ఫిల్ హార్మోనిక్ డైమండ్ వర్క్స్

చెన్నిస్ వజ్రములు

ఉన్నతమైన తయారింపు.

యిన్ వెంటర్స్:

చెన్ని రాధాకృష్ణన్ & కంపెనీ,

పెద్దబజారు, తిరుచినాపల్లి.

ఉల్లాసముతో నుండుటకు రహస్యమార్గము

ఏమానవునికైతే తనకు, తన కుటుంబమునకు ఏమి సంభవించినప్పటికీ తగినంత ద్రవ్యపుపెట్టుబడి, భద్రతయుంటే, ఇప్పటి క్లిష్టపరిస్థితులలో తనకు దినమూ కావలసిన సామానులు దొరకుట దుర్లభమైనప్పటికికూడా ఉల్లాసముతో నుండగలడు. ఒక్క లైఫ్ ఇన్సూరెన్సు పాలిసీ మాత్రమే ఆర్థిక స్వాతంత్ర్యపు గ్యారంటీ ఇవ్వగలదు.

మీ ఇష్టప్రకారము మీకు అనుకూలమైన పాలిసీని 'రూబీ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ'లో తీసుకచ్చును. మీకు దగ్గరగానున్న ఏజంటు మీకు సంతోషముతో సలహా ఇవ్వగలరు.

రూబీజనరల్ ఇన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.

జీవిత, అగ్ని, నావిక, అపాయకర భీమాలను నిర్వహింతురు,

చైర్మన్: బి. ఎం. కర్లా గారు.

హెడ్ ఆఫీసు:—8, రాయల్ యెక్సేంజి ప్లేస్, కలకత్తా.

మద్రాసు ఆఫీసు:—337, తంబుచెట్టివీధి, జార్జిటౌన్.

ఆంధ్ర సబ్ ఆఫీసు:—కాశేశ్వర్‌రావుమార్కెటు, బెజవాడ.

ఆంధ్రరహట్

60 అడుగుల లోతువరకు బావులలో నుంచి నీరు తోడును.



బలిష్ఠమైన పనిముట్లు! హెచ్చు మన్నిక!

సక్కనిపరికరము! ఖర్చులేని నడక!! పరిపక్వమైన ధర!!!

జలీబు వ్యవసాయదారులకు నారింజతోటలకును, పసుపుతోటలకును, పొగాకుతోటలకును యింతలోతు బావులలోనుంచి యెనను సులభముగా నీరుతోడుటకు 'ఆంధ్ర రహట్' మాత్రమే చాలా అనుకూలమైన విధానా అయియున్నది. అనాయాసముగాను, నిరపాయముగాను రెండెద్దులుగాని, దున్నపోతులుగాని పని చేయుటవల్ల మీరు మోటల నీరు సులభముగా తోడవచ్చును. రహట్‌ను నడుపుటకు ప్రత్యేకమైన నాయిలు లూబ్రికేటింగు ఆయిల్ మొదలగు ఇతరఖర్చులు ఏమిన్నీ కావు. పాదములు యావత్తు బలిష్ఠమైన స్టీలు యాంగ్లర్సులోను, షాఫ్టింగులోను తయారుచేయబడినవి. కాబట్టి రిపేరుఖర్చులు అవసరము. ఆంధ్ర రహట్ 4 సైజులలో తయారుచేయబడును. 1½. 2. 3. 4 గాలనుల బొక్కెనలు దాని లోపలనుబట్టి యివ్వబడును. నాలుగుజతలు యెద్దులలో తోడు నాలుగుమోటల పీట్లు రెండు యెద్దులలోనే వచ్చును.

హోల్సేల్ ఏజంట్లు:

మైసూరు మెషీనరీ మాన్యుఫాక్చరింగు వర్క్సు, బెజవాడ.

ఏజంట్లు: ఆంధ్ర ఇంజనీరింగుకంపెనీ, ఇంజనీర్సు, బెజవాడ.

గృహరక్షణమును బలపరచుట

ఔను, టైముకు సరిగా పనిని ముగించితిమి—

హార్లిక్స్‌నకు కృతజ్ఞులము



హార్లిక్స్

నేను అమూల్యమైనది. పీకారిగా పారిశ్రమపుపని చిన్నదంగ, లోగడ అవసరపడుచున్నది. కాబట్టి పర్యాలోచనచేయుచు మీరు అవసరపడుచున్నది. మళ్లీ పొడుము.

Edited, Printed & Published by S. Sambhu Pr
Patrika Press No. 7. Thambu Chetty S